# కరీంనగర్ వార్త

గురువారం 29, డిసెంబర్ 2022 | 16 పేజీలు


## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు



16లో...



2 లో..

# అర్హులకు అందని ఇండ్లు

డబుల్ బెడ్ రూంల కేటాయింపులో అవకతవకలు

ప్రతి వార్డుల్లో ఇండ్లు, భూములు, ఐటి చెల్లిస్తున్న వారికి కేటాయింపు

ఇండ్ల కేటాయింపు లిస్టులో ప్రభుత్వ ఉద్యోగుల పేర్లు

వార్డు సభలలో లిస్టులో పేర్లున్న వారికే సమాచారం

తూతూ మంత్రంగా నిర్వహించిన వార్డు సభలు

కౌన్సిలర్లకు తెలిపినా పెదవి విప్పని వైనం

మళ్లీ విచారణ చేపట్టాలని బాధితుల డిమాండ్

జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న డబుల్ బెడ్ రూం పథకంలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఎలాంటి వివక్ష లేకుండా ఇండ్లు అందజేయాలని పదే పదే సిఎం కేసీఆర్ చెప్పుతున్నారు. కానీ జగిత్యాల జిల్లా కేంద్రంలో మాత్రం ప్రతివార్డులోను అనర్హులకు ఇండ్లు కేటాయించడంతో అసలైన భాదితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మళ్లీ విచారణ చేపట్టి అర్హులైన వారికి ఇండ్లు కేటాయిచాలని డిమాండ్ చేస్తున్నారు. జగిత్యాల జిల్లాలోని నూకపల్లి అర్బన్ కాలని, కేసీఆర్ నగర్‌లో గతంలో కవిత ఎంపిగా ఉన్నపుడు ప్రత్యేక, చోరవ తీసుకోని 4,520 డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణనికి రూ.340 కోట్లు పకడ్బందీగా కార్యచరణ చేపట్టి మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు.



2 లో..

# నిబంధనలకు తూట్లు..

## అర్బన్ బ్యాంకు చైర్మన్‌కు ముగ్గురు పిల్లలు

## జిల్లా కోపరేటీవ్ అధికారికి ఫిర్యాదు

సిరిసిల్ల, ప్రభాతవార్త : సిరిసిల్ల పట్టణంలో ఉన్నటువంటి సిరిసిలల కోపరేటీవ్ అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ పట్టణ ప్రజలకు కాకుండా ఎల్లారెడ్డిపేట ప్రాంతంలోను ప్రజలకు బ్యాంకు సేవలను అందిస్తుంది. 2019లో ఎన్నికలు జరిగాయి. అర్బన్ బ్యాంకు ఎన్నికలు అంటే ప్రతి రాజకీయ పార్టీ ప్రతిష్టాత్మకంగా తీసుకుంటాయి. ఎన్నికల్లో అభ్యర్థులు పార్టీ మద్దతుతో పోటీ చేస్తారు. కోపరేటీవ్ నిబంధన ప్రకారం ముగ్గురు పిల్లలు ఉన్నవారు ఎన్నికలలో పోటీలో పాల్గొనరాదు. అలాగే బంధువులు బ్యాంకులో ఉద్యోగంలో ఉన్న కూడా పోటీకి అనర్హులు. అలాంటిది ముగ్గురు పిల్లలు కలిగినటువంటి వ్యక్తి చైర్మన్‌గా వ్యవహరిస్తున్నారని జిల్లా కో-ఆపరేటీవ్ అధికారికి ఫిర్యాదు చేశాడు.

## జనవరి నెలాఖరులోగా

# అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

- వారం రోజుల్లో మన ఊరు మనబడి కార్యక్రమంలో మోడల్ స్కూల్‌గా ఎంపిక చేసిన స్కూల్‌లలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయాలి

- రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త: వచ్చే జనవరి నెలాఖరులోగా సిరిసిల్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి మున్సిపల్ అధికారులను ఆదేశించారు.

16లో...

## శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగే దిక్కా..?



ఎంత మంది కమీషనర్లు మారిన ఆయన మాత్రం మారడు

ఆ ఒక్కడు ఉన్నంత వరకు ఏ ఉద్యోగి ఇక్కడ ఉండలేరు

16 లో..

# భద్రాద్రిలో రాష్ట్రపతి పర్యటన సక్సెస్

(మొదటి పేజీ తరువాయి..)

సూచించారు. సమాజ పురోగతి బాధ్యత ప్రభుత్వానిదో .. లేక సంబంధిత సంస్థలది మాత్రమే కాదని, అది ప్రతి ఒక్కరి కర్తవ్యమని పేర్కొన్నారు. అనంతరం ఆసిఫాబాద్, మహబూబాబాద్ జిల్లాలలో గిరిజన ప్రాంతాలలో విద్యాసదుపాయాలు మెరుగు పరుచుకునేందుకు నిర్మించిన ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలలను రాష్ట్రపతి వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి తెలుగులో అందరికి నమస్కారం అభివాదం చేసి ఆశ్చర్యానికి గురిచేశారు. ప్రముఖ కవి దాశరధి రాసిన నా తెలంగాణ కోటి రత్నాల వీణ అనే కవితాపంక్తులను ప్రస్తావించారు. తెలంగాణలో మొట్టమొదటిసారిగా ఆలయాలల్లో దర్శనార్థం చేస్తున్న పర్యటనలో దేశప్రజల సంక్షేమం కోసం ప్రార్థించే అవకాశం లభించిందని అన్నారు. పర్యాటక రంగం అభివృద్ధి ద్వారా స్థానిక ప్రజలకు ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొంటూ ప్రసాద్ పథకం ద్వారా తీసుకుంటున్న చర్యలపై కేంద్ర పర్యాటక శాఖను రాష్ట్రపతి అభినందించారు. ప్రసాద్ పథకం ద్వారా దేవాలయంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు కారణంగా దేశవిదేశాల నుండి యాత్రికులు తీర్థయాత్రలకు వచ్చే అవకాశాలు మెరుగుపడతాయని, దీంతో ఆధ్యాత్మిక, సాంస్కృతిక శోభ సంతరిల్లుతుందని ఆమె అన్నారు. ప్రసాద పథకం ద్వారా మరింత మెరుగైన సేవలు అందించాలని కోరారు. తెలంగాణ వనవాసి పరిషత్ ద్వారా గిరిజన సాంస్కృతి సంప్రదాయాల పరిరక్షణకు జరుగుతున్న కృషిని ఆమె అభినందించారు. సమ్మక్క సారలమ్మ లాంటి జాతరను సమాజ మూల విలువలను పటిష్టం చేస్తాయని, అన్ని ప్రగతి రంగాలలో మహిళల భాగస్వామ్యం ఉండాలని, గిరిజన మహిళల ఆర్థిక స్వాలంభనకు కోసం మరిన్ని చర్యలు అవసరమని పేర్కొన్నారు. ఏకలవ్య ఆదర్శ పాఠశాలను మారుమూల ప్రాంతాల గిరిజన విద్యార్థుల అవసరాలను తీరుస్తూ మెరుగైన విద్యను అందిస్తున్నాయని, నేటి తరం విద్యార్థులు భావి భారత పౌరులని విద్యార్థులతోనే దేశ భవిష్యత్తు ఉంటుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమాలను ప్రత్యక్షప్రసారం చేసి ఇతర ప్రాంతాల



గిరిజన విద్యార్థిని,విద్యార్థులను భాగస్వామ్యం చేయడం పట్ల రాష్ట్రపతి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం రాష్ట్ర శిశు శాఖ మంత్రి సత్యవతిరాథోడ్ మాట్లాడుతూ .. గిరిజన సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలను చేపట్టిందని, గిరిజన విద్యకోసం, సంస్కృతి సంప్రదాయాల పరిరక్షణ కోసం పలు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 23 ఏకలవ్య పాఠశాలలు, 33 మహిళా గురుకుల పాఠశాలలు, 183 గురుకుల పాఠశాలలు, 332 ఆశ్రమ పాఠశాలలు రాష్ట్రంలో ఉన్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గవర్నర్ తమిళసైసౌందరరాజన్, కేంద్ర పర్యాటక, సాంస్కృతిక, ఈశాన్యరాష్ట్రాల అభివృద్ధి శాఖల మంత్రి జీ.కిషన్‌రెడ్డి, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎం.పీలు ముద్దిరాజు రవించంద్ర, మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు పొదెం వీరయ్య, రేగా కాంతారావు, జడ్పీచైర్మన్ కోరం కనకయ్య, ఎమ్మెల్సీ తాత మధుసూదన్, డీఐజీ నాగిరెడ్డి, ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ సెక్రటరి రోనాల్డ్‌రాస్, జిల్లా కలెక్టర్ అనుదీప్, ఎస్పీ వినీత్, ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు, పర్యాటక శాఖ ఎం.డీ మనోహర్, దేవాదాయ శాఖ కమీషనర్ అనిల్‌కుమార్, దేవాలయ కార్యనిర్వహణాధికారి బి.శివాజీ, జిల్లా అధికారులు పాల్గొన్నారు. అనంతరం 12.45 నిమిషాలకు బయలుదేరి ఐటీసీ విశ్రాంతి గృహానికి చేరుకున్నారు. ఐటీసీలో భోజనకార్యక్రమాన్ని






ముగించుకుని 1.47 నిమిషాలకు బయలుదేరి బీపీఎల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్ చేరుకుని 2 గంటలకు బయలుదేరి ములుగు జిల్లా రామప్ప దేవాలయంనకు బయలుదేరి వెళ్ళారు.

### -రాష్ట్రపతి పర్యటనను విజయవంతం చేసిన అధికారులందరికి ధన్యవాదాలు
### -జిల్లా కలెక్టర్ అనుదీప్

భారత రాష్ట్రపతి భద్రాచలం పర్యటన విజయవంతం కావడం పట్ల జిల్లా కలెక్టర్ అనుదీప్ హర్షం వ్యక్తం చేశారు. విజయవంతం చేయడంలో అధికారులందరి కృషి, అంకితభావానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. హెలిప్యాడ్, దేవాలయం, ఫంక్షన్‌హాల్, ఐటీసీ గెస్ట్‌హౌస్‌లో అద్భుతంగా పనిచేశారని అభినందించారు. అవిశ్రాంతంగా ప్రతి ఒక్కరు కృషి చేయడం వల్ల అన్ని పనులు సకాలంలో పూర్తి చేశామని అన్నారు. భారతదేశ ప్రథమపౌరురాలు రాష్ట్రపతి కాబట్టి అత్యంత పటిష్టమైన బందోబస్తు, ప్రోటోకాల్ ఉండుట వల్ల చేపట్టిన ఆంక్షలకు ప్రజలకు కూడా బాగా సహకరించారని అన్నారు. ఇంతటి ప్రత్యేకత కలిగిన రాష్ట్రపతి పర్యటనలో ప్రాతినిధ్యం వహించినందుకు ప్రతి ఒక్క అధికారికి ధన్యవాదాలు తెలిపారు.



# విద్యార్థులు అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

## ఉన్నతశిఖరాలకు చేరుకోవాలి

## బారత రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్

ప్రభాతవార్తప్రతినిది మహబూబాబాద్

విద్యార్థిని విద్యార్థులు అవకాశాలను సద్విని యోగం చేసుకొని ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని భారతరాష్ట్రపతి అకాంక్షించారు.బుధవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్మ్ భద్రాచలంనుండి (వర్చువల్ విదానం) అన్‌లైన్ ద్వారా స్విచ్ అన్‌చేసి ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలంలోని నామాలపాడు గ్రామంవద్ద కేంద్రప్రభుత్వం గిరిజన మంత్రిత్వ శాఖ ద్వారా 35కోట్లతో 9ఎకరాల(9.35) స్థలంలో కోఎడ్యూకేషన్ కు నిర్మించిన ఏకలవ్వ మోడల్ రెసిడెన్షియల్ స్కూల సుప్రార ంబించారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ దక్షిణ భారత దేశంలోని శ్రీశైలం, భద్రాచ లం దేవాలయాలతో పాటు దేశంలోని ప్రముఖ స్థలంగా చారిత్రాత్మక కట్టడం రామప్ప తన కెంతో నచ్చాయన్నారు.భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామిని దర్శించుకోవడం అదృష్టంగా భావిస్తునాన్నని అన్నారు. మారు మూల ప్రాంతాల అభివృద్దిలో భాగంగా అతి నిరుపేదలయిన గిరిజనులకు నాణ్య మైన విద్యనందించేందుకు ఏకలవ్వ మోడల్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ప్రారంబించడం ఎంతో గొప్ప విషయమన్నారు.విద్యార్దులు ఈ అవకాశాలను సద్వినియోగ పర్చుకొని ఉన్నత శిఖరాలకు ఎదగాలని అకాంక్షి ంచారు. ఇంకా ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర గిరిజన సంక్షేమ,మహిళా శిశుసంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్,యంపి మాలోత్ కవితలు పాల్గోన్నారు.నామాలపాడు ఏకలవ్వ పాఠశాలను రాష్ట్రపతి అన్‌లైన్‌ద్వారా ప్రారంబించిన అనంతరం రెసిడెన్షియల్ స్కూల్‌లోని నూతన భవనాలలో కలెక్టర్ శశాంక ,ఇల్లందు ఎమ్మెల్యే హరిప్రియనాయక్, జడ్‌పి చైర్‌పర్సన్ అంగోత్ బిందులు జ్యోతిని వెలగించారు. అంతకుముందు ఏకలవ్వ బాలికలు గిరిజన నృత్యాలు చేశారు.ఈ కార్యక్రమంలో యంపిపి చేపూరి మౌనిక, ఇల్లందు మున్సిపల్ చైర్‌పర్సన్ డి వెంకటేశ్వర్లు, వైస్‌యంపిపి తాతాగణేష్,నామాలపాడు సర్ప ంచ్ కుంజా రవికిరణ్,యంపిటిసిలు తిరుమల శైలజాప్రభాకర్‌రెడ్డి చెరుకు పల్లి ఉపేంద్ర, సొసైటి చైర్మన్ మూలమదూకర్‌రెడ్డి, రైతుసమన్వయ కమిటి







అద్యక్షులు రేఖ ఉప్పయ్య, యంపిడిఓ చలపతిరావు.తహాశీల్దార్ రమేష్, స్కూల్ ప్రిన్స్‌పల్ రవిబాబు, బిఆర్‌ఎస్‌నాయకులు అంగోత్ శ్రీకాంత్‌నాయక్, లక్ష్మన్‌నాయక్, తదితరులు ఉన్నారు.

# పదవ తరగతి వార్షిక పరీక్షల్లో ఆరు పేపర్లు

(మొదటి పేజీ తరువాయి..)

మాత్రం ఉదయం 9:30 గంటల నుండి 12:50 గంటల వరకు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 3న తెలుగు, 4న హిందీ, 6న ఇంగ్లీష్, 8న గణితం, 10న సామాన్యశాస్త్రం, 11న సాంఘిక శాస్త్రం పరీక్షలు నిర్వహిం చేలా షెడ్యూలు విడుదల చేశారు. ప్రతి పరీక్ష నిర్వహణ సమయం 3 గంటలు. సైన్స్ పరీక్షకు మాత్రం 3:20 గంటలు కేటాయించారు. విద్యాశాఖ ప్రతిపాదన మేరకు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. పదవ తరగతి విద్యా ర్థులకు ప్రత్యేక తరగతులను కొనసాగించాలని, విద్యార్థులను వార్షిక పరీక్షల కు సిద్ధం చేయాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సూచించారు.

# వార్షిక బడ్జెట్ రూ.3042.90కోట్లు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లా కలెక్టరేట్ కార్యాలయ కాన్ఫరెన్స్‌హాల్‌లో బుధవారం జిల్లాస్థాయి డీసీసీ, డీఎల్‌ఆర్సీ సమావేశానికి ముఖ్యఅతిథిగా కలెక్టర్ సిహెచ్ .శివలింగయ్య హాజరై మాట్లాడుతూ జిల్లాలో క్రాఫ్ లోన్స్‌కింద 492.19కోట్లు, టర్మ్‌లోన్స్ 241.51కోట్లు, ఎమ్మెస్‌ఎంఈ 80.29కోట్లు, మొత్తం వార్షిక ప్రణాళిక 2838.92కోట్లు కాగా, 1148.79కోట్లు రుణాలు మంజూరు చేసినట్లు మిగతా రుణ లక్ష్యం త్వరగా పూర్తి చేయాలని బ్యాంకర్లను ఆదేశించారు. ఎస్సీ, ఎస్టీ ప్లాన్స్ పెండింగ్ యూనిట్స్, పీఎం ఈజీపీ పెండింగ్ యూనిట్స్ త్వరగా పూర్తి చేయాలని అన్నారు. పీఎం ఎఫ్‌ఎం ఈ కింద 310యూనిట్లను లక్ష్యసాధన కాగా, ఇప్పటివరకు 110యూనిట్లు మంజూరు అయినట్లు మిగతా యూనిట్స్ ఫిబ్రవరి మాసంలో పూర్తి చేయాలని అన్నారు. కొత్తగా సీఎస్సీ 100 యూనిట్స్ జిల్లాలో మంజూరు చేయుటకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికోసం రాయితీ రుణాలు తదితర రుణాలను అందిస్తుందని వాటి ప్రాముఖ్యత క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించి వాటిని సద్వినియోగం చేసుకునేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కోరారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త, ఇల్లందకుంట :



ఇల్లందకుంట మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వంగ రామకృష్ణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గూడెపు సారంగపాణి కాంగ్రెస్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ బ్రిటీషర్ల దాస్య శృంఖలాల నుంచి దేశానికి స్వాతంత్ర్యాన్ని అందించి స్వతంత్ర తొలినాళ్లలో తిండిలేక అల్లాడుతున్నా పరిస్థితి నుంచి ప్రపంచాన్ని శాసించే స్థాయికి దేశాన్ని అభివృద్ధి చేసిన పార్టీ కాంగ్రెస్ అని, 'గరీభీ హటావో' నినాదంతో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి దారిద్ర్యరేఖకు దిగువనున్న ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చి, ఆరోగ్యశ్రీ పథకం ద్వారా ప్రతీ నిరుపేద కుటుంబానికి మెరుగైన వైద్య సహకారాన్ని అందించిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని తెలియజేస్తూ దేశ ప్రజలందరికి 138వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గూడెపు ఓదెలు, కనుమల్ల రామ కృష్ణ, కొడం శ్రీనివాస్, గంగారపు మహేష్, మంకు ఐలయ్య, గడ్డి శ్రీనివాస్, అరెల్లి రమేష్, సింగిరెడ్డి గోపాల్‌రెడ్డి, ఉప్పుల ఐలారెడ్డి, గుడెపు జీయర్‌స్వామి, భోగం శ్యామ్, మురహరి చలపతి, సన్నగళ్ళ కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు మారపల్లి వంశీ, పెద్ది శివ, దంసాని రమేష్, గుండారపు సాయి, ఎన్ఎస్‌యూఐ నాయకులు దంసాని కిరణ్, అన్వేష్ పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

పెగడపల్లి- ప్రభాతవార్త :



మండలంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఘనంగా అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అవిర్భావ దినోత్సవ వేడుకలను నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను మండల అధ్యక్షులు బుర్ర రాములుగౌడ్ అవిష్కరించారు. రాష్ట్రంలో, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావటానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు గోలి మహేంధర్ రెడ్డి, తాటిపర్తి శోభరాణి, ఈరెల్లి శంకర్, ఉపాధ్యక్షులు సంది మల్లారెడ్డి, తడగొండ రాజు, ప్రధాన కార్యదర్శి చాట్ల విజయ భాస్కర్, నాయకులు గజ్జెల స్వామి, ఆకుల విష్ణు, ఆరికట్ల సంజీవ్, మద్దెల సుధీర్, తోట మల్లేశం, సింగసాని స్వామి, లక్ష్మీరాజం, పురుషోత్తం, అనీల్, ప్రవీణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మళ్లింపుపై సర్పంచుల ఆందోళన

పెగడపల్లి- ప్రభాతవార్త :



కేంద్ర ప్రభుత్వం పంచాయతీలకు విడుదల చేసిన 15వ ఆర్థిక సంఘం నిధులు తమ ప్రమేయం లేకుండానే మళ్లించారని పెగడపల్లి మండల పరిషత్ కార్యాలయం ఎదుట కాంగ్రెస్ పార్టీకి చెందిన సర్పంచ్‌లు బుధవారం ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు మాట్లాడుతూ చేసిన పనులకు నిధులు రాక ఇబ్బందులు పడుతున్న సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం విడుదల చేసిన నిధులను కూడ సర్పంచ్‌ల ప్రమేయం లేకుండా మళ్లించారన్నారు. ఈ కార్యక్రమంలో బతికపల్లి, నంచర్ల, లింగాపూర్ సర్పంచ్‌లు తాటిపర్తి శోభరాణి, గోలి మహేంధర్ రెడ్డి, ఈరెల్లి శంకర్, నాయకులు గజ్జెల స్వామి, లక్ష్మీరాజం, కొమురయ్య, అంజయ్య, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# సెస్ ఎన్నికల్లో అభివృద్ధికే ప్రజలకు పట్టం కట్టారు

**-మండల ప్రజలకు బీఆర్ఎస్ పార్టీ రుణపడి ఉంటుంది**

**-బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య**

కోనరావుపేట,ప్రభాతవార్త



సెస్ ఎన్నికల్లో మండల ప్రజలకు అభివృద్ధికే పట్టం కట్టారని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎనిమిదేళ్ల కేసీఆర్ పాలనలో మండలంలో జరిగిన ప్రజలు అభివృద్ధి పనులను చూసి బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన దేవరకొండ తిరుపతిని భారీ మెజార్టీతో గెలిపించారని అన్నారు. జరిగిన సెస్ ఎన్నికల్లో జిల్లాలోని అన్ని మండలాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి, కేసీఆర్ సర్కారు వెంటే ప్రజలకు అండగా ఉన్నారని మరోమారు నిరూ పించారని అన్నారు. తమ పార్టీ పై ప్రజలు చూపుతున్న అదరణ, అభిమానాలకు మరింతా అభివృద్ధి చేసేందుకు బాధ్యత తమ పై ఉందన్నారు. మండల ప్రజల అభిమానం ఎప్పటికి ఇలాగనే బీఆర్ఎస్ పార్టీ పై ఉండాలన్నారు. తమ పై ప్రజలకు పెట్టుకున్న నమ్మకానికి రానున్న రోజుల్లో మరింతా అభివృద్ధి పనులు చేయడంతో పాటు అందుబాటులో ఉంటూ సేవలంది స్తామన్నారు. సెస్ డైరెక్టర్‌గా తిరుపతిని గెలిపించిన మండల ప్రజలకు, కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. తిరుపతి ఎన్నికకు కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ చెన్నమనేని రమేష్‌బాబు, జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సర్పంచ్ సంతోష్ ,ఉపసర్పంచ్ శరత్, గెంటె శ్రీనివాస్, చీటివేని శివ,ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## రెండు రోజుల పాటు టిఎల్ఎం మేళా

**- మండల విద్యా శాఖ అధికారి సంపత్ రావు**

ముత్తారం, ప్రభాతవార్త.

రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న తొలి మెట్టు కార్యక్రమంలో భాగంగా ముత్తారం జడ్పిహెచ్ఎస్‌లో నిర్వహించే బోధన, అభ్యసన సామగ్రి ప్రదర్శనపై మండల, ప్రాథమిక స్థాయి టిఎల్ఎం మేళాను రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుందని మండల విద్యా శాఖ అధికారి సంపత్ రావు, మండల నోడల్ అధికారి విమల ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 29న తెలుగు పరిసరాల విజ్ఞానంకు సంబంధించిన కృత్యాలు, 30న ఆంగ్లం, గణితంకు సంబంధించిన కృత్యాలు ప్రదర్శించడం జరుగుతుందని, మండల స్థాయిలో నాలుగు ఉత్తమ టిఎల్ఎంలను ఎంపిక చేసి జిల్లా స్థాయి ప్రదర్శనకు పంపించడం జరుగుతుందని వివరించారు. ఉదయం 9.45 గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వారు కోరారు.

## కస్తూరి బా పాఠశాలలో తనిఖీ చేసిన జిసిఇఓ

ముత్తారం, ప్రభాతవార్త.

ముత్తారం మండల కేంద్రంలోని కస్తూరి బా గాంధీ పాఠశాలను డిస్ట్రిక్ట్ గర్ల్ చైల్డ్ ఇక్విటి ఆఫీసర్ (జిసిఇఓ) అనురాధ బుధవారం తనిఖీ చేశారు. పాఠశాల స్పెషల్ ఆఫీసర్‌పై ఇటీవల కలెక్టరేట్‌కు ఇచ్చిన ఫిర్యాదు నేపథ్యంలో ఆమె పాఠశాలను సందర్శించి విచారణ చేపట్టారు. ముందుగా స్కూల్ టీచర్లతో ఆమె సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం పిజిసిఆర్‌టి మౌనికతో మాట్లాడి వ్రాత పూర్వకంగా వివరణ తీసుకున్నారు. తదనంతరం పిల్లలతో మాట్లాడారు. స్కూల్‌లో ఏ విధమైన అభిప్రాయ బేధాలు రాకుండా ఉండాలని సూచించారు.

# నేరాలు-దారుణాలు

## కరాటే పోటీలలో సరస్వతీ విద్యార్థులకు పతకాలు

ప్రభాతవార్త,గంగాధర.



ఒకినోవా మార్షల్ ఆర్టు అకాడమి ఆద్వర్యంలో కరీంనగర్‌లోని సిద్దార్థ హైస్కూల్‌లో నిర్వహించిన కరాటే పోటీలలో గంగాధర మండలం సరస్వతీ విద్యార్థులు పతకాలు పొందినట్లు పాఠశాల కరస్పాండెంట్ మిట్టపెల్లి రాజశేఖర్ బుధవారం తెలిపారు. గత రెండు రోజుల క్రితం నిర్వహించిన కరాటే పోటీలలో 13 మంది విద్యార్థులు పాల్గొన్నారని అన్నారు. పాఠశాలకు చెందిన ఎం నవ చైతన్య బ్లాక్ బెల్టు,1వ డిగ్రీ సాధించినట్లు తెలిపారు. మిగితా విద్యార్థులు బెల్టులతో పాటు ప్రశంషా పత్రాలు సాధించినట్లు తెలిపారు.ఈ బెల్టులను స్థానిక ఆర్డివో ఆనందకుమార్ చేతుల మీదుగా అందించినట్లు తెలిపారు.ఈకార్యక్రమంలో ముఖ్య నిర్వహణ అధికారి వసంత్‌కుమార్,కరాటే శిక్షకుడు పి.శ్రీనివాస్,ప్రిన్సిపాల్ మిట్టపెల్లి మాధవి,అద్యాపకబృందం ప్రత్యేకంగా విద్యార్థులను అభినందించారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:



తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోరపల్లి రమణా రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను నుస్తులాపూర్ చౌరస్తాలో మోరపల్లి రమణా రెడ్డి జెండా ఎగురవేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మినారాయణ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షులు గౌస్ పాషా, కిసాన్ సెల్ అధ్యక్షులు బుర్ర అజయ్, యూత్ కాంగ్రెస్ నాయకులు అశిక్ పాషా, మన్యంపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుంటి అయోధ్య, తాళ్ళపల్లి కిరణ్, జేజేల సంపత్, కవ్వంపల్లి మహేష్, మైనార్టీ కాంగ్రెస్ నాయకులు అబ్దుల్ రజాక్, పోన్నాల చిరంజీవి, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సింథటిక్ ఫ్యాక్టరీని సందర్శించిన ట్రినిటి ఇంజనీరింగ్ విద్యార్థులు

పెద్దపల్లి, ప్రభాతవార్త.




పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటి ఇంజనీరింగ్ కళాశాల ఎంబిఎ డిప్లమా ఆధ్వర్యంలో సుల్తానాబాద్ మండలంలోని సుగుంపల్లి శ్రీరాఘవేంద్ర సింథటిక్ ప్రైవేట్ లిమిటెడ్ ఫ్యాక్టరీ కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇండస్ట్రీయల్ విజిట్‌లో భాగంగా డిప్లమా విద్యార్థులకు సింథటిక్ ఫ్యాక్టరీలో జరుగుతున్న బ్యాగుల తయారీ విధానంపై అవగాహన కల్పించేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీలోని వివిధ విభాగాలకు చెందిన అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, ప్రిన్సిపాల్ మణిగణేష్, ఎఓ సురేష్, ఎంబిఎ విభాగం అధిపతి డాక్టర్ ఆరీఫ్, సీనియర్ ఉపాధ్యాయుడు రమేష్, దామ సంపత్ తదితరులున్నారు.

# మహిళా ఉద్యోగుల సంక్షేమంకు మొదటి ప్రాధాన్యం-జీయం టీవిరావు



*రామగిరి, డిసెంబర్28, ప్రభాతవార్త*

సింగరేణిలో రోజురోజు మహిళ ఉద్యోగుల సంఖ్య పెరుగుతుందని దానికి తగ్గట్టుగా మహిళ ఉద్యోగుల సంక్షేమంకు మొదటి ప్రాధాన్యమిస్తోందని ఆర్జీ3 జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వరరావు బుధవారం అన్నారు. వివరాల్లోకి వెళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3ఏరియా జనరల్ మేనేజర్ కార్యలయంలోని మహిళ ఉద్యోగుల సౌకర్యార్థం నూతన విశ్రాంతి గది, మరుగుదొడ్లల నిర్మాణంకు శుకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీయం టీవిరావు మాట్లాడుతూ రోజురోజు సింగరేణి సంస్థలో మహిళ ఉద్యోగుల సంఖ్య పెరుగు తుందన్నారు. దానికి అనుగుణంగా కల్పించాల్సి న అవసరలపై దృష్టి పెడుతుందన్నారు. అందుకు నిదర్శనమే ఆర్జీ3 ఏరియాలో మహిళ ఉద్యోగుల కొరకు మరుగుదొడ్లల నిర్మాణమన్నారు. దీని కొరకు యాజ మాన్యం నిధులు రూ.24 లక్షలను కేటాయించి ఒదన్నారు. ఈ పనులను తర్వితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచిం చారు. ఈ కార్యక్రమంలో ఏరియా గుర్తింపు సంఘం ఉపా ధ్యక్షులు గౌతం శకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి వెంకటేశ్వర్లు, డిజియంలు విలాస్ శ్రీనివాస్ పొద్దారు, చంద్రశేఖర్, సివిల్ ఎస్ఈ పద్మరాజు, పర్చేస్ అధికారి నాగేశ్వర్‌రావు, పర్యావరణ అధికారి షఫీ, రామూర్తి, రమ్యరెడ్డి, తదితర అధికా రులు న్నారు.

## ఎన్టీపీసీ లాడ్జీలు (ఎట్‌దిరేట్) పేకాట క్లబ్‌లు ?

### - పట్టించుకోని అధికారులు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో నిఘా విభాగం నిద్రపోతున్నట్లు కనిపిస్తుంది. ఈ ప్రాంతంలోని లాడ్జీలలో పేకాట, మద్యం యథేచ్ఛగా కొనసాగుతున్నాయి. వీటితోపాటు అనేక అసాంఘిక కార్యకలాపాలు కూడా జరుగుతున్న ప్రచారం విపరీతంగా జరుగుతుంది. గోదావరిఖని, ఎన్టీపీసీ ప్రాంతాలలో పేరెన్నిక గల లాడ్జీలలో నిత్యం పేకాట క్లబ్‌లుగ విచ్చలవిడిగా నడుస్తున్న సంబంధిత అధికారుల తనిఖీలు చేసినట్లు కనిపించడం లేదు. ఈ ప్రాంతంలో కొత్త కొత్త లాడ్జలు వెలిశాయి. ఇందులో ఎన్టీపీసీలో ఒకటి, రెండు లాడ్జింగ్‌లు, గోదావరిఖనిలో రెండు, మూడింటిలో ఒక ప్రముఖుని లాడ్జింగ్‌లలో మద్యం, పేకాట నిత్యం జరుగుతున్నట్లు ప్రచారం. అలాగే ఎన్టీపీసీలో కొత్త లాడ్జీలలో ఈ పత్తాల ఆట ప్రతి నిత్యం జరుగుతుందని పలువురు అంటున్నారు. రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పేకాట క్లబ్‌లు నిషేధించారు. దరిమిలా ఇక్కడ పత్తాల ఆటపై ఆసక్తి ఉన్న వారందరూ లాడ్జీలలో పేకాట ఆడేందుకు సిద్ధం అవుతున్నారు. అలాగే గోదావరిఖనిలోని మార్కండేయకాలనీ రోడ్డులో ఉన్న లాడ్జీలో కూడా ప్రతినిత్యం లాడ్జ్ గదులు కిరాయికి తీసుకొని అందులో పేకాట ఆడుతున్నట్లు తెలుస్తుంది. పోలీసు అధికారులకు సమాచార లోపమో తెలియటం లేదు కానీ ఈ వ్యవహారం స్వేచ్ఛగా కొనసాగుతుంది. నిరోధక చర్యలు ఎప్పుడు చేపడుతారో చూడాల్సిందే.

## ప్రజాస్వామ్య దేశంగా పటిష్ట వ్యవస్థను రూపొందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### - ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ

*ముత్తారం, ప్రభాతవార్త.*



ప్రజాస్వామ్య దేశంగా పటిష్ట వ్యవస్థను రూపొందించిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని ముత్తారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో బుధవారం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి పంచారు. ఈ సందర్భంగా దొడ్డ బాలాజీ మాట్లాడుతూ నాడు దేశానికి స్వాతంత్రం తెచ్చిన ఘనత... నేడు తెలంగాణకు ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తోనే అన్ని వర్గాలకు న్యాయం జరుగుతుందని, రానున్న రోజుల్లో దేశంలో, రాష్టంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మైనారిటీ సెల్ అధ్యక్షులు వాజీద్ పాషా, మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గాదం శ్రీనివాస్, ముత్తారం గ్రామ అధ్యక్షులు కోల విజయ్, కాంగ్రెస్ నాయకులు బుచ్చం రావు, లక్కం ప్రభాకర్, అమ్ము రవి, ఎల్లారెడ్డి శ్రీనివాస్, అలగం సంపత్, ముత్తారం వార్డు సభ్యులు గుడి రాములు, మల్యాల శంకర్, రాపల్లి సురేందర్, కాట్ల రాజయ్య, కోళ్ల మహేష్, మేదరి శేఖర్, తీగల సత్యనారాయణ రావు, దాసరి చంద్రమౌళి, చీరాల వెంకటయ్య, గుడి కొండల్ రెడ్డి తదితరులున్నారు.

# పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి

### -ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*




నాణ్యమైన విద్య కోసం తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తెలిపారు. బుధవారం మండలంలోని కొనరావుపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు రూ.98లక్షల నిధులతో పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ పాఠశాలల్లో మెరుగైన విద్యను అందించాలన్న ఉద్దేశ్యంతో మౌలిక వసతులు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షితులు కావాలని, గ్రామీణ ప్రాంతాల్లో తల్లిదండ్రులు వారి పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి వారి బంగారు భవిష్యత్‌కు బాటలు వేయాలన్నారు. ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు, ప్రజాప్రతినిధులు విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు కృషి చేయాలన్నారు. ప్రైవేట్ పాఠశాలల్లో పిల్లలను చదివిపిస్తే అనవసరపు ఖర్చులు, అదనపు భారం అవుతుందని అట్టి పాఠశాలల్లో మెరుగైన వసతులు ఉండవని తెలిపారు. పిల్లలు ప్రైవేట్ పాఠశాలల్లో చదివితే బాగుపడుతారాని, ప్రభుత్వ పాఠశాలల్లో చదివితే బాగుపడరనే ఆపోహను ప్రతి తల్లిదండ్రులు తీసివేయాలని, చాలా మంది ఉన్నత స్థాయిలో ఉన్నవారు ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన వారేనని గుర్తుకు చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో దొరికే నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లో దొరకదని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వినోద్‌కుమార్, ఎంపిపి మారు సాయిరెడ్డి, సర్పంచ్ కోరెపు శ్యామల, వార్డు మెంబర్లు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ వేడుకలు

*రామగిరి, డిసెంబర్28, ప్రభాతవార్త*




మండలంలోని సెంటీనరీకాలనీలో గల శ్రీపాద భవన్‌లో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలను మండల నాయకులు ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినంను పురస్కరించుకొని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ళ శ్రీధర్ బాబు (ఏఐసీసీ కార్యదర్శి) ఆదేశాలతో మండల అధ్యక్షులు తోట చంద్రయ్య పార్టీ జెండాను ఎగురవేశారు. అదే విధంగా కేకు కట్‌చేసి పేదలకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు దేశానికి స్వాతంత్రం తెచ్చింది, అదే విధంగా తెలంగాణ రాష్ట్రంను ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీకి చరిత్ర చూస్తే పేద ప్రజలకు అండగా నిలబడి పోరాటం చేయడానికే మొదటి ప్రాధాన్యంను ఇస్తుందని ప్రజలందరూ గమనించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటీసీలు కొప్పుల గణపతి, చిందం మహేష్, కాంగ్రేస్ నాయకులు కాట సత్యం, కొలిపాక సారయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు డి.మంగయ్య గౌడ్, తదితరులున్నారు.

## జిల్లా స్థాయి యువజనోత్సవ పోటీలలో పాల్గొనేందుకు పేర్లు నమోదు చేసుకోవాలి

### - జిల్లా యువజన, క్రీడల అధికారి వై.తిరుపతి రావు

*పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.*



జాతీయ యువజన ఉత్సవాలు 2023లో భాగంగా జిల్లా స్థాయిలో నిర్వహించే యువజనోత్సవ పోటీలలో పాల్గొనేందుకు ఆసక్తి గల వారు 2023 జనవరి 2లోగా తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా యువజన, క్రీడల అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక అమర్ చంద్ కల్యాణ మండపంలో జిల్లా స్థాయి యువజన ఉత్సవాలు జనవరి 4న ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. భారతీయ జానపద శైలికి సంబంధించి జానపద నృత్యం బృందంలో గరిష్టంగా 20 మంది గల బృందంచే 1 నిమిషాల కాలపరిమితికి లోబడి ప్రదర్శించాలని, జానపద గీతాలలో గరిష్టంగా 10 మంది సభ్యులు గల బృందం 7 నిమిషాల గరిష్ట కాలపరిమితికి లోబడి ప్రదర్శన ఉండాలని, సినిమా పాటలు అనుమతించబడవని తెలిపారు. ఆసక్తి గల 15 నుంచి 29 సంవత్సరాల లోపు వయస్సు గల జిల్లాలోని యువతీ, యువకులు మాత్రమేఈ పోటీల్లో పాల్గొనేందుకు అర్హులని, జనవరి 2లోగా సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని రూం నెంబర్ 225లో గల జిల్లా యువజన, క్రీడల అధికారి కార్యాలయంలో తమ బయోడేటాను, జనన ధ్రువీకరణ పత్రం జత చేసి అందించి తమ పేర్లు నమోదు చేసుకోవాలని తిరుపతి రావు సూచించారు.

## రైతులు వంద శాతం బిల్లులు చెల్లించడం అభినందనీయం

*మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :*

రైతులు తమ వ్యవసాయ మోటర్లకు సంబంధించిన వ్యవసాయ బిల్లులు చెల్లించడం అభినందనీయమని విద్యుత్ శాఖ డిఈ తిరుపతి, ఏడీఈ మనోహర్‌లు తెలిపారు. మండలంలోని జగ్గాసాగర్ గ్రామానికి చెందిన 743 వ్యవసాయ మోటర్లకు సంబంధించిన బిల్లును రైతులంతా ఒకే సారి ఏకమొత్తంలో బుధవారం జగ్గాసాగర్‌లో చెల్లించారు. ఈ సందర్భంగా అన్ని మోటార్లకు విద్యుత్ ఆదా కోసం కెపాసిటర్లను అమర్చుకుంటామని రైతులు తెలిపారు. ఇదే విధంగా అన్ని గ్రామాల రైతులు జగ్గాసాగర్ రైతులను ఆదర్శంగా తీసుకుని బిల్లులు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాకేష్, లైన్‌మెన్ నవీన్, రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# రైతు రుణాలను తక్షణమే మాఫీ చేయాలి

## ధరణిలోని రైతు సమస్యలు వెంటనే పరిష్కరించాలని జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట జిల్లా బిజెపి ఆధ్వర్యంలో రైతుల ధర్నా

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



ధరణిని వెంటనే తొలగించాలని,తెలంగాణలో 1 లక్షలోపు రైతు రుణాలను తక్షణమే రుణ మాఫీ చేయాలని,ధరణి పోర్టల్ వైఫల్యాల వల్ల రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా జగిత్యాల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట రైతు ధర్నా,బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్రం అంది స్తున్న నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి అట్టిస్తూ కేంద్రంపై నిందలు వేస్తుందని మండిపడ్డారు. అమలు చేయాలని కోరారు.ఆకాల వర్షాల వల్ల పంట నష్ట పోయిన రైతులకు పసల్ బీమా పథకం ద్వారా పరిహారం లభిస్తుందని తెలిపారు.రైతుల సమస్యలు తీర్చకుంటే రానున్న రోజుల్లో రైతులతో ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి కరండ్ల మధుకర్ మాట్లాడుతూ గడిచిన 8 సంవత్సరాలుగా రైతులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని స్థానికంగా ఉన్న చక్కెర పరిశ్రమను అధికారంలోకి వచ్చిన వెంటనే తెరిపిస్తామని హామీ ఇచ్చి తెరువకుండా రైతులను మోసం చేసారని రాష్ట్ర ప్రభుత్వానికి చేతకాకుంటే కేంద్రానికి లేఖ రాస్తే బిజెపి ప్రభుత్వం ఫ్యాక్టరీనిక తెరుస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు మోరపల్లి సత్యనారాయణ, అసెంబ్లీ కన్వీనర్ చిలుకమర్రి మదన్ మోహన్, జిల్లా ఉపాధ్యాక్షులు, జిల్లా ప్రధాన కార్యదర్శులు, మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిసిల్లలో అన్యువల్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో గెలుపొందిన విద్యార్థులు

*జగిత్యాల,ప్రభాతవార్త :*



జగిత్యాల కృష్ణానగర్‌లో గల శ్రీ చైతన్య టెక్నో స్కూల్‌కి చెందిన 32 మంది విద్యార్థులు సిరిసిల్ల జిల్లా ఇండోర్ స్టేడియంలో జరుగుతున్న తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల అన్యువల్ జోనల్ స్పోర్ట్స్ మీట్‌లో బుధవారం విద్యార్థులు పాల్గొన్నారు.ముఖ్య అతిథులుగా హాజరైన శ్రీ చైతన్య విద్యాసంస్థల డిజిఎం లక్ష్మన్‌రావు,ఆర్ఐ.రాజు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడ నిర్వహిస్తున్న వివిధ రకాల ఆటల పోటీలు విద్యార్థులకు శారీరక మానసిక వికాసానికి ఎంతో దోహదపడుతుందన్నారు.అలాగే విద్యార్థులకు విద్యతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని సూచించారు.రాబోయే కాలంలో విద్యార్థులు మంచి క్రీడాకారులుగా ఎదిగి మన విద్యా సంస్థలకు,తెలంగాణ రాష్ట్రానికి మంచి గుర్తింపు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ పోటీలలో సిద్దిపేట,మంచిర్యాల జోన్ 21 బ్రాంచీలు పాల్గొన్నాయి.ఈ ఆటల పోటీల కార్యక్రమంలో ప్రథమ బహుమతి లక్ష్మి ప్రసన్న,ప్రణతి ఏడవ తరగతి,చెస్‌లో రెండవ బహుమతి విశ్వక్ సాయి గెలుపొందారు.మొత్తంగా జగిత్యాల విద్యార్థులు రెండవ ఛాంపియన్ షిప్‌గా గెలుపొందారు.ఈ కార్యక్రమంలో కో-ఆర్డినేటర్స్ శివ కోటేశ్వర్ రావు,నాయుడు,ప్రవీణ్ పాఠశాల ప్రిన్సిపల్ సచిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్‌రూం ఇండ్లు అర్హులకే ఇవ్వండి

### సిఎం కెసిఆర్‌కు లేఖ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*



నిరుపేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూకపల్లిలో ఇవ్వనున్న 4520 ఇండ్ల ఎంపికలో నిరుపేదలనే ఎంపిక చేయాలని,ఎంపికైన ఆస్తిపరులను తొలగించాలని పట్టణ టిఆర్ఎస్ నాయకులు కోటగిరి మోహన్ సిఎం కెసిఆర్‌కు, సిఎస్‌కు,ఎమ్మెల్సీ కవిత,జిల్లా కలెక్టర్‌కు పంపిన వినతిపత్రంలో కోరారు.బుధవారం లెటర్స్ పంపిన అనంతరం ప్రెస్‌క్లబ్‌లో ప్రకటన విడుదల చేశారు.జగిత్యాల పట్టణ పరిధిలోని 48 వార్డుల్లోని అర్హులైన నిరుపేదల కోసం ధరఖ ఖాస్తులను అధికారులు స్వీకరించా రన్నారు. ఇటీవలే ధరఖాస్తుల వివరాలను వార్డు సభల్లో ధరఖాస్తు దారుల పేర్లను ప్రకటించిన సందర్భంలో ఎందరో స్వంత ఇండ్లు ఉన్నవారి పేర్లను చదవడం జరిగిందని, పలువురు పేర్కొ న్నట్లు మోహన్ చెప్పారు. ప్రభుత్వ లక్ష్యం నిర్వీర్యం కాకుండా ఉండాలంటే అర్హులుగా ఎంపికైన వారందరి వివరాలపై సంపూర్తి సర్వే చేయిస్తే స్వంత ఇండ్లు ఉన్నోళ్లు,ప్రభుత్వ ఉద్యోగుల వివరాలు వెలుగుచూసే అవకాశం ఉందని అన్నారు.ఆ దిశగా చర్యలు, చేపట్టేలా ఆదేశాలు ఇవ్వాలని సిఎం కేసిఆర్,సిఎస్ సోమేష్ కుమార్, ఎమ్మెల్సీ కవిత, జిల్లా కలెక్టర్‌కు పంపిన లేఖలో కోటగిరి మోహన్ కోరారు.

## పంచాయతీ శాఖ డైరెక్టర్‌ను కలిసిన ఎమ్మెల్యే,ఎమ్మెల్సీ

*జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :*

పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హనుమంతరావు ఐఏఎస్‌ను కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్,ఎమ్మెల్సీ ఎల్.రమణ.గ్రామాలలో ఇటీవల పూర్తి చేసిన సిసి రోడ్లు,డ్రైనేజీలు పలు అభివృద్ధి పనుల నిధులు త్వరితగతిన మంజూరు చేయాలని పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ హనుమంతరావును కోరారు.

## స్థంభంపల్లి చెరువులోకి లక్ష రొయ్య పిల్లల విడుదల

*వెల్గటూర్,ప్రభాతవార్త :*




జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని స్థంభంపల్లి గ్రామంలో గల పెద్ద చెరువులో సమీకృత మత్స్య అభివృద్ధి పథకము ద్వారా ప్రభుత్వం లక్ష రొయ్య పిల్లలు మంజూరు చేసింది.ఈ మేరకు బుధవారం డిఎఫ్ఓ దామోధర్,మత్స్య శాఖ అధికారులు,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం సభ్యులు కలిసి వాటిని చెరువులో వదిలారు.ఈ సందర్భంగా డిఎఫ్ఓ దామోదర్ మాట్లాడుతూ తెలంగాణ వచ్చినప్పటి నుంచి ప్రభుత్వం కుల వృత్తుల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు.ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించి తీసుకున్న సాహసోపిత నిర్ణయాల వలన మత్స్య కారుల వలసలు నిలిచి,వారి జీవితాల్లో వెలుగులు నిండాయని అన్నారు.జగిత్యాల జిల్లాలో ఇప్పటివరకు 32 లక్షల చాప పిల్లలు,23 లక్షల రొయ్యలను చెరువులు,ప్రాజెక్టులలో వదిలినట్లు తెలిపారు.ఈ కార్యక్రమం ఫీల్డ్ అఫీసర్ జలపతి,రాజేంధర్,మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షుడు నాగుల రాజయ్య,ప్రధాన కార్యదర్శి గుమ్ముల శంకరయ్య,డైరెక్టర్లు నాగుల రమేష్,బోరే ఊషయ్య,సభ్యులు పాల్గొన్నారు.

## జ్యోతి హైస్కూల్ విద్యార్థులు క్షేత్ర పర్యటన

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ విద్యార్థులు క్షేత్ర పర్యటనలో భాగంగా 4వ తరగతి విద్యార్థులు పిస్సికల్చర్ (చేపల పెంపకం),రైల్వే స్టేషన్,5వ తరగతి విద్యార్థులు డయాగ్నోస్టిక్ సెంటర్,పోస్టాఫీసు,6వ తరగతి విద్యార్థులు జగిత్యాల ఫోర్ట్ (ఖిలగడ్డ),8వ తరగతి విద్యార్థులు స్థానిక ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ని సందర్శించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లాడుతూ తరగతేతర బోధన,క్షేత్రస్థాయి పరిశీలన విద్యార్థులలోని ఉత్సుకతను ప్రోత్సహించి వారిలో ఉన్న ప్రశ్నతత్వాన్నీ పెంపొందిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయ బృందం,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## టిఎల్ఎం మేళా ప్రారంభించిన మున్సిపల్ చైర్‌పర్సన్

### డా.భోగ శ్రావణిప్రవీణ్

*జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :*



జగిత్యాల పట్టణం అర్బన్ మండలం ఉపాధ్యాయుల టిఎల్ఎం మేళా కార్యక్రమంను ప్రారం భించిన పట్టణ మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణి ప్రవీణ్. స్థానిక సాయిరాం నగర్ ప్రాంతంలో గల వీక్లీ బజార్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గుగ్గిళ్ల హరీష్,మండల విద్యాధికారి గాయత్రి,ఎఫ్ఎల్ఎన్ నోడల్ ఆఫీసర్ అనిత,స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోద్యాయులు లక్ష్మినారాయణ రామానుజం,లతీఫ్,ఉపాధ్యాయ సంఘ నాయకులు అయిల్నేని నరేంధర్‌రావు,తుంగూరి సురేష్,నసీం అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీసత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ సేవలు అభినందనీయం

### మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్

*జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :*



స్థానిక ఓల్డ్ హైస్కూల్ జగిత్యాలలో శ్రీసత్య సాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విద్యార్థులకు రాగి జావా పంపిణీ కార్యక్రమాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ భోగ శ్రావణి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్నపూర్ణ ట్రస్ట్ సేవలు అభినందనీయం అన్నారు.రాగిజావ విద్యార్థులు తీసుకోవడం వల్ల రాగి లోని కాల్షియం వల్ల ఎముకలు దృఢంగా ఉంటాయని ఐరన్ వల్ల రక్తహీనత ఉంటుందని రాగిలోని ఏమైనా ఆమ్లాల వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుందని వారన్నారు.మన ఊరు-మన బడి కార్యక్రమం ద్వారా పట్టణంలో 16 పాఠశాలలు ఎంపిక కావడం జరిగిందని వాటిలో కొన్ని పాఠశాలలో పనులు ప్రారంభమైనవని మిగితా పాఠశాలలో పనులు త్వరలోనే ఎమ్మెల్యే సహకారంతో త్వరలోనే ప్రారంభిస్తామని వారన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ చుక్క నవీన్,పాఠశాల ఇంచార్జీ ప్రధానోపాధ్యాయులు బోయినిపెల్లి ఆనంద్‌రావు,సత్యసాయి ట్రస్ట్ తెలంగాణ రీజినల్ ఇంచార్జీ శ్రీకాంత్ సభ్యులు రాజశేఖర్ నాగభూషణం, రాజు ఉపాధ్యాయులు రజిత,అనిత,విద్య,పద్మ, అరుణ,హరిత, స్వరూప, రవి,సురేంధర్,పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# ఆకట్టుకున్న బోధనా అభ్యసన సామాగ్రి ప్రదర్శన



**ఇబ్రహీంపట్నం / మల్లాపూర్ - ప్రభాతవార్త :**

తొలిమెట్టు కార్యక్రమం అమలులో భాగంగా మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయులచే తయారు చేయబడిన బోధనా అభ్యసన సామాగ్రిని బుధవారం ప్రదర్శించారు. కాగా ఇట్టి కార్యక్రమాన్ని ఎంపిపి జాజాల భీమేశ్వరి, జడ్పీటిసి కంఠం భారతిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులచే తయారు చేయబడిన 98 బోధన ఉపకరణాలను ప్రదర్శించగా మండలం లోని అని ౖ పాఠశాలల విద్యార్థులు సందర్శించారు. ఇట్టి ఉపకరణాల నుంచి ఉత్తమమైన వాటిని సబ్జెక్టుకు ఒకటి చొప్పున నాలుగింటిని ఎంపిక చేసి జిల్లా స్థాయి టిఎల్ఎం మేళాకు పంపడం జరుగుతుందని తొలిమెట్టు మండల నోడల్ అధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి కట్కం ప్రభు, సర్పంచ్ నేమూరి లత, ఎంపిటిసి తిమ్మని రాములు, క్లస్టర్ నోడల్ అధికారులు గణేష్ స్థాయికి ఎంపికైన భోదన ఉపకరణాలు తెలుగు సబ్జెక్టుల్లో యుపిఎస్ డబ్బా, ఇంగ్లీష్ సబ్జెక్టుల్లో ఎంపిపిఎస్ ఇబ్రహీం పట్నం, పరిసరాల విజ్ఞానంలో యుపిఎస్ డబ్బా, గణితంలో పిఎస్ ఇబ్రహీంపట్నం పాఠశాలలు తయారు చేసిన బోధన ఉపకరణాలు జిల్లా స్థాయికి పంపిస్తున్నట్లు మండల నోడల్ అధికారి గడ్డం శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**మల్లాపూర్‌లో...**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా మండలంలోని రాఘవపేట గ్రామంలోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంను బుధవారం నిర్వహించారు. ఇట్టి కార్యక్రమంలో మండలంలోని అన్ని పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తమతో రూపొందించబడిన అభ్యసన సామాగ్రిని తెలుగు, ఆంగ్లం, గణితం, పరిసరాల విజ్ఞానం సబ్జెక్టులలో రూపొందించి ప్రదర్శించారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు సామాగ్రిని వీక్షించగా ఉపాధ్యాయులు బోదన సామాగ్రి ఉపయోగాన్ని వివరించారు. ఉపాధ్యాయులు ప్రతి పాఠ్యాంశంకు బోధనాభ్యసన సామాగ్రిని రూపొందించి వాటితో విద్యాభోధన నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్, అనిత, నాగన్నలు, ఆర్‌పిలు వెంకటేష్, భూమేశ్వర్, కిరణ్, జీవన్, రాజేంధర్, తదితరులు పాల్గొన్నారు.

## పరామర్శ

**చొప్పదండి ప్రభాతవార్త:**

చొప్పదండి మున్సిపల్ కార్పోరేషన్ కార్పోరేటర్ వడ్లూరి గంగరాజు తండ్రి మరణించినందున వారి కుటుంబ సభ్యులకు వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ



నియోజక వర్గ ఇంచార్జీ తడగొండ సత్యరాజ్‌వర్మ ప్రగాఢ సానుభూతి తెలిపారు. వారివెంట మండల పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి రాజేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోదుంపల్లి శ్రీకాంత్, ప్రముఖ కాంగ్రెస్ నాయకులు చీకటి కుమారస్వామి తదితరులు ఉన్నారు.

## ప్రోసిడింగ్ కాపీ అందజేత

**చొప్పదండి ప్రభాతవార్త:**



మండల పరిదిలోని చాకుంట గ్రామానికి జిల్లా పరిషత్ నిధుల ద్వారా ఐదు లక్షల రూపాయల సిసి రోడ్డు నిర్మాణానికి మంజూరు చేసిన జడ్పీటీసీ మాచర్ల సౌజన్య వినయ్ కుమార్ చేతులమీదుగా ప్రోసిడింగ్ కాపీని అందజేశారు. ఈ సందర్బంగా జడ్పీటీసీకి చాకుంట ప్రజల తరుపున గ్రామ సర్పంచ్ పెద్ది శంకర్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దాసరి అనిల్, కల్లెపల్లి సురేష్ తదితరులు పాల్గోన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్బావ దినోత్సవ వేడుకలు

**రామడుగు ప్రభాతవార్త:**



కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్బావ దినోత్సవ వేడుకలను మండల కేంద్రంలో బుధవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సీనియర్ నాయకులు పంజాల శ్రీనివాస్, మహమ్మద్ యూనిస్‌లను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ పార్లమెంటరీ మాజీ అద్యక్షులు నాగి శేఖర్, కర్ణ శ్రీనివాస్, నీలం లక్ష్మణ్, అనుపురం తిరుపతి, రాయమల్లు, శ్రీనివాస్, మల్లికార్జున్, బాపురాజు, సముద్రాల సత్యం, నేరెళ్ల మల్లేశం, పాల్గోన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం

**వీణవంక, ప్రభాత వార్త:**

వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన పద్దం పద్మ మంగళవారం ఆత్మహత్య చేసుకున్న సమచారాన్ని తమ నాయకుల ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే ఈటల రాజేందర్ పదివేల రూపాయలను పంపించగా మండల అధ్యక్షులు రామిడి ఆదిరెడ్డి, సర్పంచ్ ఎల్లారెడ్డి, స్కూల్ చైర్మన్ సంది సమ్మిరెడ్డి, నల్లగోని రమేష్‌లు మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**వీణవంక, ప్రభాత వార్త:**



వీణవంక మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు సాహెబ్ హుస్సేన్ ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం హుస్సేన్ మాట్లాడుతూ.... పేద ప్రజల కోసం పాటుపడేది కాంగ్రెస్ పార్టీయేనని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు కర్ర భగవాన్ రెడ్డి, నాయకులు రాజిరెడ్డి, కొమురయ్య, మధుకర్ రెడ్డి, నల్లగోని వీరయ్య, అనిల్ రెడ్డి, జయపాల్ రెడ్డితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ మీడియం స్కూల్ నూతన భవన నిర్మాణానికి ఎమ్మెల్యే శంఖుస్థాపన

**మెట్‌పల్లి - ప్రభాతవార్త :**



ఉర్దూ మీడియం స్కూల్ నూతన భవనం నిర్మాణ పనులను బుధవారం కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు శంఖుస్థాపన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెలే ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు ప్రభుత్వం తరుపున అభివృద్ధి పనులకు కార్యాచరణ చేపడుతున్నట్లు తెలిపారు. టిఆర్ఎస్ ప్రభుత్వ హాయంలో పాఠశాల అభివృద్ధి పనులు, మౌలిక వసతుల రూపకల్పనకు ఎంతో కృషి చేసిందని తెలిపారు.ఈ సందర్భంగా మైనార్టీ యూత్ అధ్యక్షుడు మహ్మద్ ఆఫ్రోజ్ ఎమె ్మల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మర్కాజి కమిటి అధ్యక్షుడు కుతుబ్ పాషా, నాయబ్, సదర్, ఫారుక్, షకీల్, గజుల్, మసీద్ అద్యక్షుడు వకీల్, మార్కెట్ డైరెక్టర్ ఆలీమ్, నవాబ్, ఇక్కు, ,తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ఘన సన్మానం

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**



నూతన గ్రామ పంచాయితీ భవన నిర్మాణానికి రూ.20లక్షల నిధులు మంజూరుకి కృషి చేసిన ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావును మెట్‌పల్లి టిఆర్ఎస్ కార్యాలయంలో మండలంలోని చిట్టాపూర్ గ్రామ సర్పంచ్ కడకుంట్ల సాయి ఆధ్వర్యంలో బుధవారం శాలువతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాలాభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్న సిఎం కెసిఆర్‌కు, ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మెన్ నేరెళ్ళ మోహన్‌రెడ్డి, ఎంపిటిసి దేవక్క, గ్రామా రైతుబంధు సమితి అధ్యక్షుడు నూతుల లక్ష్మినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్‌లో ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :**



మండలంలోని జగ్గాసాగర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు బుధవారం కిసాన్ సెల్ మండలాధ్యక్షుడు పిడుగు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బండి ప్రశాంత్, జైడి రవి, పుప్పాల గంగాధర్, ఎండి ఉస్మల్, డబ్బా రాజరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రం సీడర్ పద్ధతితో రైతుకు మేలు

**మల్లాపూర్ - ప్రభాతవార్త :**

మల్లాపూర్ మండల కేంద్రంలో డ్రం సీడర్ పద్దతిలో రైతు నల్ల ఏకాంబర్ పొలంలో ఐదు ఎకరాల్లో వ ్యవసాయాధికారిణి లావణ్య ఆధ్వర్యంలో బుధవారం వరినాటు వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారిణి మాట్లాడుతూ డ్రం సీడర్ పద్దతి ద్వారా సరైన సమయంలో కలుపు యాజమాన్యం పాటిస్తే కూలీల సమస్యను ఆదిగమించవచ్చన్నారు. పది రోజుల ముందుగా పంట చేతికి వస్తుందన్నారు. ఈ పద్దతి ద్వారా ఎకరాకు కనీసం ఆరు వేల వరకు ఆదా చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఎఇఒ గజానంద్, ఆర్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ డబ్బ రమేష్‌రెడ్డి రైతులు ఎకంబర్, సంధ్య, తెడ్డు రాజం, గుజ్జుల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికులతో వెట్టి చాకిరి చేయించుకుంటున్న యాజమాన్యం

**- బిజెపి నాయకులు కౌశిక హరి**

గోదావరిఖని, ప్రభాతవార్త.




సింగరేణి కాలరీస్ సంస్థలోని ఓపెన్ కాస్టు గనుల్లో డ్రైవర్లుగా పని చేస్తున్న కార్మికులకు సరైన వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యం వెట్టి చాకరి చేయిస్తుందని బిజెపి సీనియర్ నాయకులు కౌశిక హరి అన్నారు. బుధవారం గోదావరిఖని ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గడిచిన ఐదు సంవత్సరాల నుంచి డ్రైవర్లుగా కొనసాగుతున్న వారికి వేతనాలు పెంచలేదని ఆయన తెలిపారు. కార్మికుల కోసం పని చేసే నాయకులందరూ ఐక్యంగా యాజమాన్యంకు నోటీసులు ఇచ్చి చర్చలు జరిపి వారికి వేతనాలు పెంచుతామని ఆయన ప్రతిపాదించారు. ఈ మేరకు అందరికీ సమాచారం ఇస్తానని, అందరితో కలిసి యాజమాన్యంతో చర్చిస్తే సమస్య పరిష్కారం అవుతుందని ఆయన భావించారు. కొంత మంది అధికార పార్టీ నాయకులు కార్మికులను బెదిరిస్తూ ఉన్నత ఉద్యోగాలు తొలగిస్తామని బ్లాక్ మెయిల్ చేస్తున్నారని ఆరోపించారు. ఇలాంటి బెదిరింపులకు లొంగేది లేదని, అందరం ఒకే సారి యాజమాన్యంతో చర్చించి ఓపెన్ కాస్టు గనుల్లో పని చేస్తున్న కార్మికులందరికీ న్యాయం జరిగేందుకు కృషి చేయాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ విలేకరుల సమావేశంలో మోహన్ తదితరులు పాల్గొని మాట్లాడగా, సుమారు వంద మంది కార్మికులు పాల్గొన్నారు.




## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను యైటింక్లయిన్‌కాలనీలోని తెలంగాణ చౌరస్తా వద్ద పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండేటి రాజేష్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి, అనంతరం కేక్ కట్ చేసి పంచి, మాట్లాడారు. భారత జాతీయ సంగ్రామంలో ఎంతో మంది మహానీయులు అసువులు బాసారని, ఈ 75 సంవత్సరాల కాలంలో పల్లె పల్లెకు యుపిఎస్ స్కూల్స్, మండలానికి ఒక జడ్పి స్కూల్, నియోజక వర్గానికి ఒక జూనియర్ కాలేజీ, జిల్లాకు డిగ్రీ కాలేజీలు కట్టించడమే కాకుండా దేశంలో ఐఐటిలు, ఇంజనీరింగ్ కాలేజీలు, మెడికల్ కాలేజీలు, నిమ్స్ ఆసుపత్రులు కట్టించడం, దేశంలో ఎత్తైన బాక్రానంగల్ ప్రాజెక్ట్, దేశంలో అతి పెద్ద ప్రాజెక్టులు కాంగ్రెస్ హాయంలోనే జరిగాయని అన్నారు. రాబోయే రోజుల్లో ఎర్ర కోటపై ఎగిరేది కాంగ్రెస్ పార్టీ జెండానేనని అన్నారు. ఈ కార్యక్రమంలో చాట్ల సదానందం, రేశవేని కేశవులు, యాదగిరి తిరుపతి, అనుము రాములు, దేవనపల్లి చక్రపాణి, కిషన్ నాయక్, బండారి సునీత, సాంబయ్య, మెరుగు రాజేశం, మెతుకు అవినాష్ తదితరులున్నారు.

## నిరుపేద విద్యార్థికి సైకిల్ అందజేసిన జగిత్యాల జిల్లా ఎవిఓపిపిఎ అధ్యక్షులు



### రాజేశుని శ్రీనివాస్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :

జగిత్యాల జిల్లా స్పెషల్ బ్రాంచ్‌లో ఎఎస్ఐ ఆఫ్ పోలీస్‌గా పనిచేస్తున్న రాజే శుని శ్రీనివాస్, జగిత్యాల జిల్లా ఎవిఓపిపిఎ అధ్యక్షునికి, జెడ్పి హెచ్‌ఎస్ ఈదుల లింగంపేట పాఠశాలలో 6వ తరగతి చదువుతున్న నిరుపేద విద్యార్థి ఎండి.రషీద్‌కు సైకిల్ అవసరం వున్నదని,తెలియగానే రాజేశుని శ్రీనివాస్ వెంటనే స్పందించి రషీద్‌కు సైకిల్ అందించి ఉన్నత చదువులు చదువుకోవడానికి ప్రోత్సహించి, అట్టి విద్యార్థిని,ఉన్నత శిఖరాలు అధిరో

## సహకార పరిపతి సంఘాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**-జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ**

కోనరావుపేట,ప్రభాతవార్త



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా జడ్పీ చైర్మన్ న్యాలకొండ అరుణ అన్నారు. బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ప్రహారీ గోడ నిర్మాణానికి ఆమె భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్నా సంఘాలుగా వ్యవసాయ పరపతి సంఘాలు ఎంతో ఉపయోగపడుతున్నాయని అన్నారు. అదేవిధంగా రైతుల సంక్షేమం కోసం పని చేస్తున్న ప్రభుత్వం దేశంలోనే తెలంగాణ ప్రభుత్వం నిలుస్తుందన్నారు.రైతులకు పంటల సాగు కోసం పెట్టుబడి సాయం కింద రైతు బంధు ఇస్తున్నా ఏకైకా సీఎం కేసీఆర్ నిలుస్తారని అన్నారు. అందుకే బీఆర్ఎస్ పార్టీకి వెంటే ప్రజలు ఉంటారని జరిగిన సెస్ ఎన్నికలే నిదర్శంగా నిలుస్తున్నాయన్నారు. ప్రహారీ గోడ నిర్మాణానికి జడ్పీ నిధులు రూ.5 లక్షలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఆ నిధులతో నిర్మాణాలు వెంటనే ప్రారంభించి, పూర్తి చేయాలన్నారు. అనంతరం సహకార సంఘం కొత్త సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. అదేవిధంగా సెస్ డైరెక్టర్‌గా ఎన్నికైనా దేవరకొండ తిరుపతిని సింగిల్‌విండో పాలకవర్గ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చంద్రయ్యగౌడ్, సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్య, వైస్ చైర్మన్ అనుపాటి భూంరెడ్డి,బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు మాల్యాల దేవయ్య, సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి, ఎంపీటీసీ చారీ, నాయకులు న్యాలకొండ రాఘవరెడ్డి, డైరెక్టర్‌లు,సిబ్బంది పాల్గొన్నారు.

## మంత్రివర్గ విస్తరణలు దాసరికి చోటు కల్పించాలి

ఎలిగేడు,ప్రభాతవార్త :



తెలంగాణ ప్రభుత్వం సంక్రాంతికి మంత్రి వర్గ విస్తరణ జరిపే అవకాశం ఉందని ఊహగానాలు వెలుబడడంతో పెద్దపల్లి నియోజకవర్గం నుండి రెండుసార్లు శాసనసభ్యులు గెలిచి నా దాసరి మనోహర్ రెడ్డికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని ఎలిగేడు మండల టిఆర్ఎస్ నాయకుడు ఆర్యవైశ్య సంఘం మండల ప్రధాన కార్యదర్శి తాటిపల్లి సతీష్‌బాబు అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ నిరంతరం ప్రజల్లో ఉంటూ పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న దాసరికి తెలంగాణ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు, మంత్రివర్గ విస్తరణ అవకాశం కల్పించాలని కోరారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో విద్యార్థుల శ్రమదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :



మున్సిపల్ పరిధిలోని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శ్రీవాణి డిగ్రీ. పీజీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కాయకల్ప కార్యక్రమంలో శ్రీవాణి కళాశాల కరస్పాండెంట్ రేకులపల్లి శేశాంక ఆదేశాల మేరకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, కళాశాల విద్యార్థులు క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమం చేపట్టి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది, ప్రిన్సిపాల్స్ బండారి కమలాకర్, బాలసాని శ్రీనివాస్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ శ్రావణ్, పిడి సతీష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు అన్నదానం

సుల్తానాబాద్, ప్రభాతవార్త :

మున్సిపల్ పరిధి పూసాలలోని శ్రీశంభులింగేశ్వరస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కందుకూరి పద్మప్రకాష్‌రావు అయ్యప్ప స్వాములకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే బిరుదు రాజమల్లు, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వాముల వద్దనుండి ఆశీర్వాదం తీసుకున్నారు.

## రైతులకు అధునాతన రీతిలో సింగిల్ విండో భవన నిర్మాణం

**"మల్యాల సింగిల్ విండో చైర్మన్ రాంలింగారెడ్డి**

మల్యాల ప్రభాత వార్త:



మల్యాల మండల కేంద్రంలోని సింగిల్ విండో ద్వారా రైతులకు సేవలు విస్తరించేందుకు అన్ని వసతులతో సింగిల్ విండో భవన సముదాయాన్ని రూ. 30 లక్షలతో నిర్మాణం చేపట్టినట్టు సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి తెలిపారు, ప్రస్తుతం కార్యాలయ భవనం సంఘ గిడ్డంగిలోనే నిర్వహిస్తున్నందున కార్యాలయం సిబ్బందితోపాటు పాలకవర్గం రైతులకు ఇబ్బంది కలుగుతున్నందున, పాలకవర్గం తీర్మాణం మేరకు కొత్త కార్యాలయ భవన నిర్మాణం చేపట్టినట్లు ఆయన తెలిపారు, ఈ మేరకు ఆయన బుధవారం నిర్మాణ పనులను విండో డైరెక్టర్ కాటిపల్లి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి పరిశీలించారు, కొత్తగా నిర్మించే సింగిల్ విండో భవనంలో స్ట్రాంగ్ రూమ్‌తో పాటు చైర్మన్ గది, పాలకవర్గం సమావేశ మందిరం కార్యాలయ సిబ్బంది గదితో పాటుగా బైపాస్ రోడ్డు మార్గంలో షాపింగ్ గదులను నిర్మాణం చేయడం జరుగుతుందన్నారు, రైతులకు సేవలు విస్తరించడంతో పాటు సంఘం ఆధ్వర్యంలో ఆదాయాన్ని పెంచేందుకు, సంఘాన్ని ప్రగతి పథంలో నడిపించేందుకు అనేక చర్యలు తీసుకుంటున్నామని, రెండు నెలలలో భవన సముదాయాన్ని పూర్తి చేసేందుకు యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపిస్తున్నామని చైర్మన్ రాంలింగారెడ్డి తెలిపారు.

# రాష్ట్రపతి పర్యటన దృశ్య మాలిక



రాష్ట్రపతికి స్వాగతం పలుకుతున్న మంత్రులు పువ్వాడ, సత్యవతి రాథోడ్











రామాలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న రాష్ట్రపతి











గిరిజన సాంస్కృతిక నృత్యం చేస్తున్న రాష్ట్రపతిముర్ము



రాష్ట్రపతి ముర్ముతో చర్చిస్తున్న కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి



వర్చువల్ ద్వారా ఏకలవ్య పాఠశాలను ప్రారంభిస్తున్న రాష్ట్రపతి ముర్ము



గిరిజన సాంస్కృతిక నృత్యం చేస్తున్న రాష్ట్రపతి ముర్ము









# సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాలి

**-బ్యాంక్ మేనేజర్ ఉపేందర్**

కోనరావుపేట,ప్రభాతవార్త



విద్యార్థులు సాంకేతికత, ఆర్థిక వ్యవస్థ పై విద్యార్థులు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని తెలంగాణ గ్రామీణ బ్యాంక్ మేనేజర్ ఉపేందర్ సూచించారు. బుధవారం కోనరావుపేట మండలం ధర్మారం గ్రామంలోని ఉన్నత పాఠశాలలో నిజామాబాద్ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో విద్యార్థులకు కళాజాత బృందం చేత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు పెన్నులు,నోట్‌బుక్‌లు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ విద్యార్థులు గ్రామాల్లో అక్షరాస్యత ప్రాముఖ్యత గురించి పలువురికి అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా వీలు చేసుకున్న విద్యార్థులు వారి సమీపంలో ఉన్న నిరక్షరాస్యులను అక్షరాభ్యాసం చేసేలా కృషి చేయాలన్నారు. అక్షరాస్యతను నిర్మూలించిన పుడే దేశం ఆర్థికాభివృద్ధి సాధిస్తుంద న్నారు. మారుతున్న కాలను గుణంగా విద్యార్థులు సాంకేతికతను అంది పుచ్చుకొని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం స్వప్న, ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్, కోఆర్డినేటర్ వెంకట రమణ, రియాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

# అయ్యప్ప మండల పూజలో పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్ శ్రావణిప్రవీణ్

జగిత్యాల అర్బన్,ప్రభాతవార్త :



జగిత్యాల అయ్యప్ప ఆలయంలో మండల పూజ కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల మున్సిపల్ చైర్‌పర్సన్ డా.భోగ శ్రావణిప్రవీణ్ దంపతులు. అయ్యప్ప స్వామి ఆశీస్సులు జగిత్యాల ప్రజలపై ఎల్లప్పుడు ఉండాలని జగిత్యాల అన్ని రంగాల్లో అభివృద్ధి జరగాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## ఎన్నికలు జరిగిన తీరును
# చూస్తే సిగ్గనిపిస్తోంది

**- ప్రశ్నిస్తే పోలీసుల ద్వారా అరెస్ట్ చేయిస్తున్నారు**

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి రమాకాంత్ రావు**

సిరిసిల్ల బ్యూరో, డిసెంబర్ 28, ప్రభాతవార్త :



సెస్ ఎన్నికలు జరిగిన విధానం చూస్తే సిగ్గనిపిస్తోందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆవునూరి రమాకాంత్ రావు అన్నారు. బుధవారం సిరిసిల్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిరిసిల్ల విద్యుత్ సహకార సరఫరా సంఘం (సెస్) ఎన్నికలు నామినేషన్ ప్రక్రియ మొదలుకొని కౌంటింగ్ వరకు గమనిస్తే అన్ని అక్రమాలు జరిగాయని ఆరోపించారు. పోలింగ్ బాక్స్‌లను భద్ర పరిచే సమయంలో వాటికి సీల్ వేయకుండ తరలించారని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలో అనేక మంది నాయకులు అనధికారంగా ఉన్నా అధికారులు పట్టించుకోలేదని ఆరోపించారు. ఒక బాక్స్‌కు సీల్ వేయలేదని అభ్యర్థి ఆందోళన చేయడంతో పోలీసులు అక్కడ నుంచి తరలించారని తెలిపారు. ప్రశ్నిస్తే పోలీసులను ముందు పెట్టి అణచివేస్తున్నారని మాట్లాడే స్వేచ్ఛ కూడ లేకుండ అధికారపార్టీ వ్యవహరిస్తుందని తెలిపారు. ప్రజలు ఓట్లేసి గెలిపించినప్పటికీ రాకుండ అడ్డుకుంటున్నారని విమర్శించారు. సామాన్యులు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండ ఈ ప్రభుత్వం చేస్తుందని రమాకాంత్‌రావు అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు అన్నల్‌దాస్ వేణు, నాయకులు బర్కం నవీన్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలులో దేశానికే
# ఆదర్శం తెలంగాణ రాష్ట్రం

**- చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్**

రామడుగు ప్రభాతవార్త:



సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మండలానికి చెందిన 25 మంది లబ్ధిదారులకు 25,02,900 రూపాయల విలువ గల కళ్యాణలక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మాట్లాడుతూ అన్ని వర్గాల అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కెసిఆర్ పని చేస్తున్నారని అన్నారు. 2014 ముందు ఆడపిల్లల పెళ్లి చేయాలంటే ఆడపిల్లల తల్లిదండ్రులు అప్పు చేసి పెళ్లి చేసేవారని టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కెసిఆర్ ఆడబిడ్డలకు మేనమామగా మారి ఒక్క లక్ష నూట పదహారు రూపాయలను పేద ప్రజలకు చెక్కుల రూపంలో నేరుగా ఇస్తున్నామని తెలిపారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకం ఆడబిడ్డలకు ఒక భరోసాగా ఉందని గతంలో ఏ ప్రభుత్వం కూడా ఆడబిడ్డలకు ఆర్థిక భరోసా ఇవ్వలేదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కలిగేటి కవిత, జడ్పీటీసీ సభ్యురాలు మార్కొండ లక్ష్మి, ఎంపిడిఒ మాల్లోత్, తహసీల్దార్ రాజ్‌కుమార్, మార్కెట్ కమిటి చైర్మెన్ మామిడి తిరుపతి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్ఈఓ శంకర్‌కి సన్మానం

రామగిరి, డిసెంబర్28, ప్రభాతవార్త



మండలంలోని సింగరేణి సంస్థ జనరల్ మేనేజర్ కార్యాలయంలో లేబర్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి ఎన్.శంకర్‌ను జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వర్‌రావు శాలువతో బుధవారం సన్మానించారు. వివరాల్లోకి వెళ్ళితే ఇటీవలే నూతనంగా లేబర్ ఎన్ఫోర్స్మెంట్ సెంట్రల్ అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఎన్.శంకర్ సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో పర్యాటనకు వచ్చారు. ఈ సందర్భంగా ముందుగా ఆయన జీయంను కలిశారు. ఈసందర్భంగా జీయం టీవిరావుతో పాటు అధికారులు డిజియంలు విలాస్ శ్రీనివాస్ పొద్దారు, రవీందర్‌రెడ్డి, సివిల్ ఎస్ఈ పద్మరాజు, నాగేశ్వర్‌రావులు శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన ఏరియాలోని సంస్థలో వివిధ ఏరియాల్లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వివరాలను అడిగి తెలుసుకున్న ఆయన కార్మికుల రిజిస్టర్లను పరిశీలించారు. ఆయన వెంట సంబంధిత అధికారులున్నారు.

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు**

**-కాంగ్రెస్ మండలాధ్యక్షుడు పాషా**

కోనరావుపేట,ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయాలని ఆ పార్టీ మండలాధ్యక్షుడు ఫిరోజ్ పాషా కోరారు.బుధవారం కోనరావుపేట మండల కేంద్రంలో 137వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు పాషా మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండాను నియోజకవర్గంలో ఎగురవేయాలనీ, దానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి ఎంతో అవసరమన్నారు. కాంగ్రెస్ పాలనలోనే ప్రజలకు అన్ని విధాలుగా అభివృద్ధి సాధించారని అన్నారు. తిరిగి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు తిరిగి అభివృద్ధి బాట పడుతారని అన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు గోపాల్, ఎల్లయ్య,భూమేష్,శోభన్,తాళ్లపల్లి ప్రభాకర్,సదానందం, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్

**- పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి**

పెద్దపల్లి, ప్రభాతవార్త.



నిత్యం రైతు సంక్షేమాన్ని కోరే... రైతు బాంధవుడు ముఖ్యమంత్రి కెసిఆర్ అని పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు. రైతు బంధు నిధుల విడుదలపై హర్షం వ్యక్తం చేస్తూ రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షుడు, జిల్లా డైరెక్టర్లు, మండల గ్రామ కో ఆర్డినేటర్లతో కలిసి బుధవారం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సిఎం కెసిఆర్ చిత్ర పటానికి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... దేశంలో మరేతర రాష్ట్రంలో లేని విధంగా రైతుల కోసం సిఎం కెసిఆర్ సంక్షేమ పథకాలను చేపడుతున్నారని అన్నారు. రైతును రాజుగా మార్చడమే లక్ష్యంగా సిఎం కెసిఆర్ ముందుకు సాగుతున్నారని చెప్పారు. రైతాంగానికి పంట పెట్టుబడి అందిస్తున్న ఏకైక రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ అని అన్నారు. 70.54లక్షల మంది రైతులకు రైతు బంధు ద్వారా 7,677 కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమా చేయడం పట్ల హర్షం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత రెడ్డి, ఎంపిపిలు బాలాజీ రావు, బండారి స్రవంతి శ్రీనివాస్, మోహన్ రావు, రైతు సమన్వయ సమితి మండల కో ఆర్డినేటర్లు కావేటి రాజు, నిదనపురం దేవయ్య, సుధాకర్ రావు, ఈసారపు వెంకటేశం, అనంత రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు పురం ప్రేమ్ చందర్ రావు, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, రైతు కో ఆర్డినేటర్లు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవం





**ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ 138 ఆవిర్భావ వేడుకలను పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నాయకులు, కార్యకర్తల సమక్షంలో అట్టహాసంగా నిర్వహించారు. ముందుగా పార్టీ కార్యాలయం ఎదుట పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం కేక్‌ను కట్ చేసి సంబురాలు జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 1885వ సంవత్సరంలో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్‌గా ఆవిర్భవించిన నాటి నుంచి నేటి వరకు కాంగ్రెస్ పార్టీ బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే లక్ష్యంగా పనిచేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఎంతో మంది మేధావులు, రాజకీయ ఉద్దండులుగా కొనసాగుతూనే ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పాలనలో దేశంలో వారి ఆధ్వర్యంలో ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టారన్నారు. దేశం కోసం దేశ ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ నాయకులు, దేశ ప్రధానులు సైతం ప్రాణాలను అర్పించిన సంఘటనలు నేటికీ ప్రజల్లో నిలిచిపోయాయన్నారు. కేవలం స్వార్థపూరిత, బ్లాక్‌మెయిల్ రాజకీయాలతో నేడు దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వాలు పాలనను కొనసాగిస్తున్నాయన్నారు. ప్రజా ప్రతినిధులను కొనుగోలు చేయడం ఇతర పార్టీల నేతలను డబ్బులిచ్చి కొనుక్కునే సంస్కృతికి దిగజారారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ఇటువంటి ప్రలోభాలకు గురిచేయలేదని గుర్తు చేశారు. నిజాయితీ, పేదల సంక్షేమం, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా నేటికీ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. భవిష్యత్తులో కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం అందరం కలసికట్టుగా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లెందు పట్టణ, మండల అధ్యక్షులు దొడ్డ డానియేల్, పులి సైదులు, నియోజకవర్గ నాయకులు వెంకటేశ్వర్లు, గుగులోత్ రవి, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్‌కోరి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ హరికృష్ణ, వి.రాజయ్య, పట్టణ ఉపాధ్యక్షులు జెట్టి కిషోర్, ఐజాక్, సైదుమియా, లింగంపల్లి శ్రీనివాస్, బీసీ సెల్ నాయకులు శంకర్, వాంకుడోత్ నాగరాజు, వాసుదేవ్, మహమూద్, వెంకట్‌నారాయణ, లక్ష్మణ్‌రావు, జీవి భద్రం, కృష్ణ, ఆర్.జగన్నాథం, గోపాల్, కంచర్ల శ్రీనివాస్, కమలమ్మ, చెంచమ్మ, సుమిత్ కోరి, కృష్ణ, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీతోనే దేశ అభివృద్ధి సాధ్యమైందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భూక్య దేవానాయక్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 1885 డిసెంబర్ 28న అఖిల భారత కాంగ్రెస్ పార్టీని మాజి బ్రిటిష్ అధికారి ఏఒ హ్యూమ్ స్థాపించారని, భారతదేశ స్వాతంత్ర్యం కోసం పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారని వారిలో మహాత్మగాంధీ, బి.ఆర్ అంబేద్కర్‌లు సభ్యులుగా ఉండి దేశానికి ఎంతో సేవలు చేశారని అన్నారు. 138 ఏండ్ల కాంగ్రెస్ పార్టీ స్వాతంత్రం కోసం పోరాడిందని అన్నారు. గాంధీ, నెహ్రూ నాయకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహించి ఆగ్లేయులను తరిమి కొట్టిన గనత పార్టీకే చెందుతుందన్నారు. 1947లో స్వాతంత్రయం ఆనంతరం భారత దేశంలో 49ఏళ్ల అధికారంలో బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీ వల్లనే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు సాధ్యమైందన్నారు. బిజెపి బిఆర్ఎస్ ప్రభుత్వాలు కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది అనేఅవగాహన లేకుండా మాట్లాడటం చాలా బాధకరమని చరిత్ర తెలియకుండా కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడతే కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ఉరుకోమని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస పార్టీ నాయకులు, పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్‌రావు, రాసమల్ల నరసయ్య, మాజి సర్పంచ్ ఇస్లావత్ రెడ్యానాయక్, రవీందర్‌సింగ్, మహిళ అద్యక్షురాలు ఆకారపు స్వప్న, చంద్రకళ, ఈసం ప్రసాద్, పునెం లవ్‌కుమార్, బన్సిలాల్, బాలాజీ, ఆదామ్, బోడ భిముడు, అజ్మీర సుక్యా, బెల్లం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరు మన బడి పనులను వేగవంతంగా నిర్వహించండి



**కామేపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త:** ఎంపిక చేసిన ప్రభుత్వ పాఠశాలల్లో చేపట్టిన మన ఊరు - మన బడి పనులను వేగవంతంగా నిర్వహించాలని ఎంపీడీవో పీవీఎస్ఎన్ గుప్తా, ఎంపీవో జీవిఎస్, ఏపీవో అద్దంకి శ్రీరాణి, ఐటీడీఏ ఏఈ ఎస్ఆర్ఆర్ మూర్తి బుధవారం కోరారు. కామేపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మన ఊరు - మన బడి పథకం కింద చేపట్టిన పనుల పురోగతిపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు ప్రసంగించారు. పనులను నిబంధనలకు అనుగుణంగా నాణ్యత ప్రమాణాల ఆధారంగా త్వరితగతిన పూర్తి చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని జూనియర్ పంచాయితీ కార్యదర్శులను, ఇజిఎస్ సిబ్బందిని కోరారు. మండలంలో మొత్తం 12పాఠశాలలో 18పనులను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాటిలో ఇప్పటికి 4 పనులు పూర్తి అయిన్నట్లు వివరించారు. ఈ సమావేశంలో జూనియర్ పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్‌కుమార్, జి.నెహ్రూ, హట్కర్ పార్వతి, రవికుమార్, సురేష్, రాజేష్, రమేష్, విజయ, అనురాధ, భాస్కర్, చరణ్, వెంకటేష్, మోహన్, ఈజీఎస్ టీఏలు భాస్కర్, సుప్రియ, బావుసింగ్, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో పెప్స్ డే



**ఖమ్మం విద్యావిభాగం, డిసెంబర్ 28, ప్రభాతవార్త :** ఖమ్మం నగరంలోని త్రివేణి పాఠశాలలో నిర్వహించారు. ప్రీప్రైమరీ విద్యార్ధినీ విద్యార్థుల వికసనం కోసం జరిపే ఈ ప్రక్రియ ఎంతో ఉపయోగకరమైందని పాఠశాల డైరెక్టర్ డా॥గొల్లపూడి వీరేంద్రచౌదరి తెలిపారు. ఆకారాలను గుర్తించడం ద్వారా పిల్లల్లో జ్ఞాపకశక్తి పెరుగుదల బాగా ఉంటుందని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ...పిల్లల మానసిక వికాసం కోసం ఇలాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించగలమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరవు, త్రివేణి స్కూల్ సీఆర్‌వో కాట్రగడ్డ మురళికృష్ణ, పాఠశాల ప్రిన్సిపల్, సిబ్బంది పాల్గొన్నారు.




## ఆరోగ్యవంతమైన పిల్లలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగాలి



**టేకులపల్లి, ప్రభాతవార్త:** పోషణ లోపంతో బాధపడే పిల్లలను గుర్తించి ఆరోగ్యవంతమైన పిల్లలు ఉండాలనే లక్ష్యంతో ముందుకు సాగాలని సీడీపీవో మంగతార అన్నారు. బుధవారం ముత్యాలంపాడు రైతువేదికలో అతితీవ్ర లోప పోషణను గుర్తించడం, నివారించడం, అనారోగ్యంతో ఉన్న శిశువులను ఆహారం ఎలా ఇవ్వాలి అనే 13,14 మాడుల్‌పై అంగన్వాడీ టీచర్లకు వివరించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ జీ.విజయ, ఏసీడీపివో కె. అరుణ, కె. సక్కుబాయి, కె. అనురాధ, జి. లక్ష్మి, విజయకుమారి, యశోద, బి. నిర్మల, స్వరజ్యాలక్ష్మి, కలిదబేగం, పోషణ అభియాన్ నాగిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మరణ దృవీకరణ పత్రాలు అందజేయండి



**ఇల్లెందు, ప్రభాతవార్త :** సింగరేణి ఇల్లెందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, విశ్రాంత ఉద్యోగులు సీఎంపీఎఫ్ కార్యాలయ ఆదేశంతో వితంతు పించను మంజూరీ కొరకు మరణ ధృవీకరణ పత్రం అందజేయాలని ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు తెలిపారు. ప్రస్తుతం పించను పొందుతున్న విశ్రాంత ఉద్యోగుల మరణాంతరం మరణ దృవీకరణ పత్రం అందజేయగానే సంబంధిత వారికి వితంతు పించను మంజూరు చేయడం కొరకు, ప్రస్తుత తమ బ్యాంకు ఖాతాను (ఫార్మర్/సర్వైవర్) మోడ్‌లోనికి మార్చుకోవాలని తెలిపారు. తద్వారా వీలైనంత త్వరగా వితంతు పించను మంజూరు చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులు, ప్రస్తుత బ్యాంకు ఖాతాను (ఫార్మర్/సర్వైవర్) మోడ్‌లోకి మార్చుకొని తమ బ్యాంకు పాస్‌పుస్తకం కాఫీని సంబదిత గని, విభాగాలలో అందజేయాలన్నారు.

## మొబైల్ వ్యాన్ ద్వారా వైద్య శిబిరం ఏర్పాటు



**ఇల్లెందు, ప్రభాతవార్త :** ఆజాది కా అమృత్ మహోత్సవం సందర్భంగా సింగరేణి ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు ఆదేశాలతో 95వ వారంలో భాగంగా మెడికల్ మొబైల్ వ్యాన్ ద్వారా ఆరోగ్య-వైద్య శిబిరం బుధవారం నిర్వహించారు. ఏరియా పరిధిలోని కోయగూడెం ఓసీ పరిసర ప్రాంతాలైన ధారపాడు, కొత్తూరు, లక్ష్మీపురం, కొప్పురాయి, పెట్రాంచెలకస్టేజీ గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలకు చలికాలంలో తీసుకోవాల్సిన ఆరోగ్య పరమైన జాగ్రత్తలపై డాక్టర్ విజయరాజు అవగాహన కల్పించారు. అనంతరం వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన వారికి వైద్యం అందించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల పెద్దలు పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

<u>ఓదెల, ప్రభాత వార్త:</u>

ఓదెల మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఆదేశాలతో జాతీయ కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జెండా ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మండల అధ్యక్షులు మాట్లాడుతూ.... దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన పార్టీ, తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, దేశంలో అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందని, కాంగ్రెస్ పాలనలో నిరుపేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలతో ప్రజలను ఆదుకున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అలాగే దేశంలో అనేక ప్రభుత్వరంగ స్థలాలను, ఐటి రంగాన్ని, నీటి



పారుదల ప్రాజెక్టులు, ప్రభుత్వ ఆసుపత్రులు, విద్యాసంస్థలు ఏర్పాటు చేసిందని అలాగే బడుగు, బలహీన వర్గాలకు సామాజిక న్యాయం జరిగిందని అన్నారు. ఇప్పుడు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజలను మభ్యపెడుతూ అరాచ కమైన అవినీతి పాలనను కొనసాగిస్తున్నాయని, ఈడి ఐటి దాడులతో ప్రజా వ్యవస్థని నాశనం చేయాలని చూస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, రానున్న 8 నెలల కాలంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజా సమస్యలపై పోరాడుతూ కాంగ్రెస్ పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు కష్టపడుతూ ముందుకు సాగాలని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూప్ నారాయణ పేట్ సర్పంచ్ అంకం రమేష్, బోడకుంటి శంకర్, అల్ల సుమన్ రెడ్డి, కట్కూరి సోమిరెడ్డి, నాగపూర్ రవి, చింతం కుమార్ స్వామి, గొర్ల శ్రీనివాస్, సంతోష్, తీర్థాల వీరన్న, క్యాతం వెంకన్న, అంబాల కొమురయ్య, నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన సదస్సు

<u>జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :</u>

ఆచార్య వారసత్వాన్ని పురస్కరించుకొని బుధవారం జగిత్యాల పట్టణంలోని గీతా విద్యాలయంలో ఏర్పాటు చేసిన ఆచార్య వారసత్వాన్ని సందర్భంగా విద్యార్థులు రెడ్ కలర్‌ల దుస్తులతో వివిధ రకాల ఫ్రూట్స్ వేషధారణలతో,అలాగే చిన్నారుల నృత్యాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న శ్రీనివాస్ చారి మాట్లాడుతూ భారతదేశాన్ని ఎలా కాపాడు కోవాలో ప్రపంచం అంతా అజ్ఞానంలో ఉన్నప్పుడు మన దేశంలో ఉన్నటువంటి శాస్త్రవేత్తలు విద్యను విజ్ఞానాన్ని అందించా రన్నారు. ఆ కాలంలోనే తక్షశిలలో 10 వేల 500 మందికి విద్యను



అందించామని అన్నారు.మనం ఏ దేశానికి వెళ్లకుండానే విద్యను నేర్చుకున్నాం.ఈనాడు వాడు తున్న సున్నా ఆర్యభట్ట కనిపెట్టాడు. మనము సున్నాను ప్రపంచానికి అందించాం .ఈనాడు భరద్వావజ విమానాన్ని కనిపెట్టితే ఈనాడు రైట్ బ్రదర్స్ అని అంటున్నాం,మన భారతదేశ తత్వాన్ని మరిచిపోయి ఇంగ్లీష్ వారి పేర్లను చెప్పుకుంటు న్నామన్నారు. సత్యమేవ జయతే నాడుని మీలో నింపి నేనొక భారతీయుని నాలో భారతీయ తత్వం ఉంది.భారతీయ జీవ కణాలు మానలో ఉన్నాయి. మీరు వట్టి వట్టి విద్యార్థులు కాదు,భరతమాత ముద్దుబిడ్డలు అని అన్నారు.విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గీతా విద్యాలయానికి మంచిపేరు తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డా.నరేష్, అశోక్ రావు, లక్ష్మారెడ్డి,శ్రీనివాస చారి, లక్ష్మణరావు, అరుణ్, శివకుమార్, విద్యార్థులు, పోషకులు, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

# పనులు త్వరగా పూర్తి చేయాలి

**నాణ్యత ప్రమాణాలు పాటించాలి**

**నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే అధికారులదే బాధ్యత**

**గ్రంథాలయ కార్యాలయం పనులు ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్,మున్సిపల్ చైర్‌పర్సన్**

<u>జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :</u>

పనులలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ జిల్లా గ్రంథాలయ భవన పనులు త్వరగా పూర్తి చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్,మున్సిపల్ చైర్‌పర్సన్



డా.భోగ శ్రావణిప్రవీణ్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో నూతనంగా నిర్మాణం జరుగుతున్న జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యాలయం పనులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డా.గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్,మున్సిపల్ చైరపర్సన్ భోగ శ్రావణిప్రవీణ్‌లు.ఈ సందర్భంగా చైర్మన్ గొల్లపల్లి చంద్రశేఖర్ గౌడ్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో సెంట్రల్ లైబ్రరీ నిర్మాణం కొరకు 14 గుంటల స్థలము కేటాయించడం దానిని నిర్మాణంలో భాగంగా మున్సిపల్ చైర్‌పర్సన్ తనిఖీ చేయడం జరిగింది. ఎప్పటికప్పుడు అభివృద్ధి పనులను దగ్గర ఉండి చూసు కుంటున్న చైర్‌పర్సన్‌కు అభినందనలు తెలుపుతూ గ్రంథాలయ కార్యా లయంలో మెరుగైన సదుపాయాలు కల్పించి వాటి అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ డా.నరేష్,డిఈ రాజేశ్వర్,నాయకులు ఒద్ది రాంమ్మోహన్,వర్క్ ఇన్స్పెక్టర్ అంజద్ పాల్గొన్నారు.

# శ్రీ చైతన్యలో వైవిధ్యం - 2022

<u>తిమ్మాపూర్, ప్రభాత వార్త:</u>

శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్‌లో వైవిధ్యం - 2022 పేరుతో జాతీయ సాంకేతిక సదస్సు బుధవారం నిర్వహించారు. ప్రొటెక్ సోల్యూషన్స్ వైస్ ప్రెసిడెంట్ రవి కిరణ్ పాలడుగు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.... కంప్యూటర్ సైన్స్, కోడింగ్ మూలాలు, ప్రాథమిక అంశాలపై పట్టు ఉండి కంప్యూటింగ్ రంగంలో కొత్త ఒరవడులను సొంతంగా గమనిస్తూ వాటిపై నైపుణ్యాలను పెంపొందించుకొంటేనే ఉజ్వల భవిష్యత్ ఉంటుందన్నారు. కంప్యూటర్ సైన్స్ అభ్యసిస్తున్న ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని పాఠ్యాంశాల మూలాలపై, ప్రాథమిక అంశాలపై పట్టు సాధిస్తూ కోడింగ్‌ను ఒక అలవాటుగా మార్చుకొంటూ సాఫ్ట్‌వేర్ రంగంలో కాలానుగుణంగా ఆవిష్కృతమవుతున్న నూతన సాంకేతికతపై నైపుణ్యం సాధించి, ప్రస్తుత పోటీ ప్రపంచంలో ప్రత్యేక సామర్థ్యాలు, ప్రతిభ కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చనని వివరించారు. ఇలాంటి సదస్సుల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థులు నిరంతరంగా మారుతున్న కొత్తగా ఉద్భవిస్తున్న ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్‌లు, డాటాబేస్‌లు, క్లౌడ్ కంప్యూటింగ్, ఆపరేటింగ్ సిస్టమ్స్, నెట్ వర్కింగ్స్, డబ్లింగ్, సెక్యూరిటీ లాంటి సాంకేతిక అంశాలలో నైపుణ్యత అభివృద్ధి చేసుకుంటే సలసాయైన ఉద్యోగవకాశాలను కలిగి ఉంటూనే ఆకర్షిణీయమైన వేతనాలతో కూడిన ఉన్నత ఉద్యోగాలను పొందవచ్చని తెలిపారు. వీటితో పాటుగా పాలన దక్షత, సామకూల వైఖరీతో వ్యవహరించడం, సమయ నిర్వహణ, కమ్యూనికేట్ చేయగలిగే సామర్థ్యం, ప్రాబ్లమ్ సాల్వింగ్, క్రిటికల్ థింకింగ్ వంటి సాఫ్ట్ స్కిల్స్ కూడా ఇలాంటి సదస్సులతో నేర్చుకోవచ్చని వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహిస్తున్న సీఎస్ఈ డిపార్ట్‌మెంట్, ప్రోత్సహిస్తున్న శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యాన్ని అభినందించారు.

# బోధనోపకరణాలతో సామర్థ్యాల పెంపు

<u>బుగ్గారం,ప్రభాతవార్త :</u>



బోధనోపకరణాలతో విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలు పెంపొందుతాయని తహశీల్దార్ ఫారుక్,మండల విద్యాధికారి భూమయ్య పేర్కొన్నారు.తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా పాఠశాల సముదాయ సమావేశ నిర్వహణతో కలిపి బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సీఈ ఆర్టీ మార్గదర్శకాల మేరకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి టిఎల్ఎం మేళా నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల్లో అభ్యసన సామార్థ్యాలను,మేధాశక్తిని పెంపొందించేందుకు లోకాస్ట్,నోకాస్ట్ మెటీరియల్‌తో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా ఆకర్షణీయంగా భోదనోపకరణాలు తయారుచేసిన ఉపాధ్యాయులను అభినందించారు.ప్రధానంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలు అవుతున్న తొలిమెట్టు దృష్ట్యా ప్రతి స్కూల్ నుంచి సబ్జెక్టు వారీగా టిఎల్ఎంలు రూపొందించారు.వీటిలో ఉత్తమంగా నిలిచిన 5 టిఎల్ఎంలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు బాల గంగాధర్,ఎస్ఎంసి చైర్మన్ శ్రీనివాస్‌గౌడ్,మండల కో ఆప్షన్ సభ్యుడు రహ మాన్,సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లు, నాగరాజు,శ్రీనివాస్, తిరుపతి, రాజేష్, సిఆర్‌పి పురుషోత్తం,వివిధ పాఠశాలల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అలరించిన బోధనోపకరణ మేళ

<u>వెల్గటూర్,ప్రభాతవార్త :</u>

తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రతిష్టవంతంగా నిర్వహించి విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాలను పెంపొందించే ఉద్దేశ్యంతో రూంపొందించిన మండల స్థాయి భోధనోపకరణ (టిఎల్ఎం) మేళాకు ఉపాధ్యాయుల నుంచి విశేష స్పందన లభించింది.పాఠశాల సముదాయ సమావేశ నిర్వహణతో కలిపి బుధవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్సీఈఆర్టీ మార్గదర్శకాల మేరకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో మండల స్థాయి టిఎల్ఎం మేళా ఏర్పాటు చేశారు.ఇందులో విద్యార్థులు అభ్యసన సామార్థ్యాలను,మేధాశక్తిని పెంపొందించేందుకు లోకాస్ట్,నోకాస్ట్ మెటీరియల్‌తో ఉపాధ్యాయులు సృజనాత్మకంగా ఆకర్షణీయంగా భోదనోపకరణాలు రూపొందించారు.వీటిని స్కూల్ కాంప్లెక్స్,పాఠశాలల వారీగా ప్రదర్శన ఏర్పాట్లు చేశారు.ప్రధానంగా ప్రస్తుత విద్యా సంవత్సరంలో ప్రాథమిక,ప్రాథమికోన్నత పాఠశాలల్లో అమలు అవుతున్న తొలిమెట్టు దృష్ట్యా తెలుగు,ఆంగ్లం,గణితం,పరిసరాల విజ్ఞానం ఇవిఎస్ అంశాలకు సంబంధించి ప్రతి స్కూల్ నుంచి సబ్జెక్టువారీగా టిఎల్ఎం రూపొందించారు.వీటిలో ఉత్తమంగా నిలిచిన 5 టిఎల్ఎంలను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు.వీరిలో మునీంద్ర- గొడిసెలపేట, ఎం.శ్రీనివాస్-గుల్లకోట,వి.శ్రీనివాస్-వెంకటాపూర్,వై,స్వరూప-శానబండ,జి .శోభ-కొండాపూర్‌లు తయారు చేసిన టిఎల్ఎంలు జిల్లా స్థాయికి ఎంపికయ్యాయి.ఈ ప్రదర్శనను జెడ్పిటిసి సభ్యురాలు బి.సుధారాణి,మార్కెట్ కమిటీ చైర్మన్ పత్తిపాక వెంకటేష్,తిలకించి ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.పాఠశాల స్థాయిలో వీటిని సద్వినియోగ పరిచి విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాలని అభిలాషించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి బత్తుల భూమయ్య,తొలిమెట్టు నోడల్ అధికారి ఎం.లచ్చయ్య,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పద్మలత,శ్రీనివాస్,సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్లు జి.సత్తయ్య,బి.శ్రీదేవి,టి.కుమారస్వామి,నీలం సంపత్‌కుమార్,క్లస్టర్ రిసోర్స్ పర్సన్స్ వైద్య వెంకటేశ్వర్లు,బి.రజిని,జే.రాజారాణి,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# ప్రజా సంక్షేమ సిద్దాంతాలే కాంగ్రెస్ ఎజెండా

***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 28***

తెలంగాణ ప్రజల మనోబావాలకు అనుగుణంగా జరగబోయే నష్టాన్ని గ్రహించి నేటి తెలంగాణ రాష్ట్రానికి కారణమైన కాంగ్రెస్‌పార్టీ ప్రజా సంక్షేమ సిద్దాంతాలే కాంగ్రెస్ ఎజెండాగా ముందుకు సాగుతుందని ఆ పార్టీ నేతలు పగడాల మంజుల, దారావత్ భద్రునాయక్, తలారి చంద్రప్రకాష్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం బస్లాండ్ సెంటర్‌లో రాజీవ్ విగ్రహం వద్ద పార్టీ పతాకాన్ని ఎగురవేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ సమున్నత బారతావని వరకు భిన్నత్వంలో ఏకత్వం నుండి బారత్ ఐక్యత వరకు కాంగ్రెస్ పార్టీ పాటుపడి ఇండియా



రూపురేఖలు తీర్చిదిద్దందన్నారు. కులమతాలకు అతీతంగా ఎందరినో రాజకీయంగా తీర్చిదిద్ది అత్యున్నత పదవులు ఇవ్వడంతోపాటు తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటుచేసి ప్రతి తెలంగాణ పౌరుడి ఆకాంక్షను నిలిపిన ఏకైక పార్టీ కాం గ్రెస్ అన్నారు. 138 సంవత్సరాల చరిత్ర ఉందని స్వతంత్ర్యం కోసం ఎన్నో పోరాటాలుచేసి ఎంతోమంది అసువులు బాసి దేశానికి పేరు తెచ్చిన ఘనంగా కాంగ్రెస్‌దేనన్నారు. పూర్వవైబవం రావాలంటే తెలంగాణలోను, కేంద్రంలోనే కా ంగ్రెస్ అదికారంలోకి రావాలన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కా ంగ్రెస్ పార్టీ వరంగల డిక్లరేషన్‌లో రాహుల గాంధీ తెలిపారన్నారు. రాహుల్ జోడో యాత్రను స్ఫూర్తిగా తీసుకుని ప్రతి కార్యకర్త సైనికుడిలా విజృంభించి పార్టీ ఉన్నతికి కృషి చేయాలన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గడ్డం వెంకటేశ్వర్లు, సురేందర్ మణియార్,, వాంకుడోతు గోపాల్ నాయక్, పి శ్రీనివాస్, చట్టు వీరబద్రం, ఆవుల వెంకేటశ్వర్లు, తాజుద్దీన్, చాంద్‌పాషా, నరసింహారావు, వీరభద్రం, వెంకన్న, గుగులోతు వీరన్న,హంకీ, గడ్డమీది రామారావు పాల్గొన్నారు

# బాల్య వివాహాల నియంత్రణ కమిటి లక్ష్యం

***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 28***

గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలను నియ ంత్రించే క్రమంలో పరిరక్షణ కమిటిలు ఏర్పడ్డాయని జిల్లా బాలల పరిరక్షణ సోషల్ వర్కర్ హరిప్రసాద్, అంగన్వాడీ సూపర్వైజర్ రమాదేవిలు అన్నారు సింగరేణి మండలం వెంకటియాతండాలో సర్పంచ్ బానోతు భూలి అధ్యక్షతన బాలికల పరిరక్షణ కమిటి సమావేశం నిర్వహించారు 18 ఏళ్ల లోపు పిల్లలను ఉద్దేశించి రక్షణ, సంరక్షణ అవసరమైన పిల్లలను ఏ విధంగా కమిటి సభ్యులు గుర్తించాలో తెలుపుతూ ఏ విధంగా పర్యవేక్షణ చేయాలో అవగాహన కల్పించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ గ్రామంలో బడి బయట పిల్లలను బాల కార్మికులుగా గుర్తించి పాఠశాలలకు వెళ్లేలా



పర్యవేక్షణ చేస్తుండాలన్నారు. ఎవరైనా తల్లిదండ్రులు మైనార్టీ బాలలకు వివాహం చేస్తున్నారన్న సమాచారం అందితే తక్షణమే ఆ పెళ్లిళ్ల నిలుపుదల చేస్తామన్నారు. బాల్యవివాహాల వల్ల జరిగే అనర్దాలను వారికి వివరించి బాల్యవివాహం జరిపిస్తే చట్టపరంగా తీసుకోబోయే చర్యలను వారిక తెలపాలన్నారు. గ్రామంలోని పిల్లలను ఎవరైనా సూటిపోటి మాటలతో వక్రబుద్ధితో ఇబ్బందులు పెడితే వాటిని పరిష్కరించేందుకు కమిటి సబ్యులు చర్యలు తీసుకోవాలన్నారు. పిలలు లేని దంపతులు చట్ట ప్రకారం దత్తత సంస్థల ద్వారా సమాచారం తెలుసుకుని ప్రభుత్వ ఆధ్వర్యంలో పిల్లలను వారికి దత్తత ఇచ్చి చట్టపరమైన కోర్టు ఆదేశాలతో బర్త్ సర్టిపికెట్ ఇప్పి ంచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి భూక్యా సోనీ జామ్లా, పంచాయతీ కార్యదర్శి లోకేశ్వరీ, ఎఎన్ఎం విజయలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జర్పుల శాంతి, బానోతు కుమారి, అన్నమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మున్న్యా, గుగులోతు బాబూలాల్, రాద, లక్ష్మి, ఆంగోతు కుమార్, పవన్ , నికిత పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా మారిన రహదారిమార్గం

## టర్నింగ్‌లో ట్రాన్స్‌ఫార్మర్లే ప్రమాద సంకేతాలు

***కారేపల్లి, ప్రభాతవార్త, డిసెంబర్ 28***

పేరుపల్లి-పోలంపల్లి గ్రామాల మద్యగల బిటి రహదారి మార్గం నేడు ప్రమాదకరంగా మారింది. రహదారికి ఇరువైపులా చెత్త చెదారం పెరగడంతోపాటు ఎదురుగా వచ్చే వాహనాలను గుర్తించే పరిస్థితి లేదు. ప్రతి ఏడాది రహదారులకు ఇరువైపలా వర్షాకాలం ముగిసిన తరువాత చెత్త చెదారం తొలగిస్తారు. అయితే ఈ మార్గం మరమ్మత్తులను పంచాయతీ రాజ శాఖ పట్టించుకోకపోవడం ప్రమాదాలకు నెలవులుగా





మారాయి ఈ రహదారి మార్గంలో ప్రధాన మూల మ లుపు వద్ద రెండు విద్యుత ట్రాన్స్ పార్మర్లు ఉండటం ప్రాణసంకటంగా మారింది. వాహనాలు ఆదమరిస్తే విద్యుత్‌ఘాతానికి గురికావాల్సిన పరిస్తితి నెలకొంది. మూలమలుపు వద్ద ట్రాన్స్‌ఫార్మర్లను విద్యుత్ శాఖ తొలగిస్తే ప్రమాదాలను నివారించే అవకాశాలు ఉంటుంది. ప్రమాదాలు జరిగినపుడే స్పందించే కంటే ముందస్తు చర్యలు తీసుకుంటే బాగుంటుందనేది స్తానిక గ్రామాల ప్రజలు భావిస్తున్నారు. ఇప్పటికైనా పంచాయతీ రాజ్ అధికారులు రహదారి మార్గానికి మరమ్మత్తులు చేపట్టి ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించేలా చర్యలు తీసుకోవాలని బాదిత గ్రామాల ప్రజలు

# నాణ్యమైన విత్తనాలతో అధిక దిగుబడులు

***కామేపల్లి, డిసెంబర్ 28 ప్రభాతవార్త :***

నాణ్యమైన విత్తనాలతోనే అధిక దిగుబడులను సాధించవచ్చునని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబుయాదవ్ అన్నారు. రైతులు పంటలను సాగు చేసే క్రమంలో నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకోవాలని కోరారు. కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన అంబడిపూడి మల్లిఖార్జునరావు రైతు మిరప తోటలో క్రిష్ణవేణి, పవన్, సాయి సీడ్స్ హైబ్రిడ్ విత్తనాల వారు స్వర్ణముకి రకంపై బుధవారం మిరప క్షేత్ర ప్రదర్శన నిర్వహించారు. విత్తనాల ఎంపికతోనే పంట అధిక దిగుబడి పొందడంతో పాటు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని, తెగుళ్ళను తట్టుకునే శక్తి ఉంటుందన్నారు. సుమారు ఎకరం 35క్వింటాల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. రైతు మల్లిఖార్జున రావును కంపెనీ ప్రతినిధులు రైతులు ఘనంగా సన్మానించారు. ఈ



కార్యక్రమంలో ఎండీ శంకర్‌రెడ్డి, వేమారెడ్డి, జిల్లా సెల్స్ మేనేజర్ దిరిశాల వేణు, బానోత్ నర్సింహనాయక్, రైతులు ధనియాకుల మాధవ్‌రావు, వెంకటేశ్వరరావు, శ్రీనివాస్, రాంబాబు, అప్పారావు పాల్గొన్నారు.




## హమాలీ ఖర్చు ప్రభుత్వం భరించాలి: బొంతు



***వైరా,డిశెంబర్28,ప్రభాతవార్త:***

వైరా మండలం సిరిపురం గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ధాన్యం పండించిన రైతులకు ప్రభుత్వం ఇస్తున్న ధర గిట్టుబాటు కావడం లేదని, ప్రభుత్వం ఉద్దేశ్యపూర్వకంగా రైతులను నష్టాలు ఊబిలోకి నెడుతుందని ధాన్యం పండించుటకు ఎరువులు, పురుగు మందులు ట్రాక్టర్ ఖర్చులు కూలీలు ఖర్చులు విపరీతంగా పెరిగాయని పండిన పంటను అమ్ముకుంటే రైతుకు గిట్టుబాటు కావడం లేదని, ధాన్యం రైతులు అప్పులు ఊబిలో చిక్కుకుపోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల కార్యదర్శి మందా సైదులు, దొంతి వీరాచారి, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా 138వ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



***వైరా,డిశెంబర్28,ప్రభాతవార్త:***

వైరా నియోజకవర్గ కేంద్రంలో 138వ భారత జాతీయ కాంగ్రేస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాందాస్‌నాయక్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం రాందాస్‌నాయక్ మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్యం కోసం కాంగ్రేస్ పార్టీలో ఎందరో మహానుభావులు శ్రమించారని, వారిలో మహాత్మాగాంధి, బిఆర్.అంబేద్కర్ తదితరరులు అనేకమంది ఇందులో సభ్యులుగా ఉండి దేశానికి ఎంతో సేవ చేశారని, కాంగ్రేస్ పార్టీ దేశం కోసం పుట్టిన పార్టీ అని అన్నారు. 138వ కాంగ్రేస్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కాంగ్రేస్ శ్రేణులు రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చి ప్రజలకు రాబోయే రోజుల్లో పార్టీని అధికారంలోకి తెచ్చి ప్రజలకు అండదండలుగా ఉండాలని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఏదునూరి సీతారాములు, వైరా మండల కన్వీనర్ శీలం వెంకటనర్సిరెడ్డి, పాలేటి నర్సింహారావు, యడ్లపల్లి వీరయ్య, దాసరి దానియేలు, పల్లపు కొండలు, పొదిలి హరినాథ్, వైరా సోషల్ మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ గంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రేస్ అధ్యక్షులు పమ్మి అశోక్, గుగులోతు రాము, బొర్రా గోవిందరావు, కిరణ్,బత్తుల శ్రీను, పువ్వాళ్ళ రాము, కాంగ్రేస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన కేసీఆర్, కేటీఆర్‌కు కృతజ్ఞతలు

## విలేకరులతో మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్

*సత్తుపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

సత్తుపల్లి మున్సిపాలిటీలోని వివిధ అభివృద్ధి పనులకు సీఎం కేసీఆర్, ఐటీ మరియు పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌లు రూ. 30 కోట్లు నిధులు మంజూరు చేయడం పట్ల సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ మరియు పాలకవర్గం కృతజ్ఞతలు తెలియజేశారు. మున్సిపల్ కార్యలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వం ఈ దిగువ తెలిపిన అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి.

అంబేద్కర్ ఆడిటోరియం మరియు లైబ్రరీ నిర్మాణాలకు రూ. 2 కోట్ల 65 లక్షలు, గాంధీ నగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 30 లక్షలు, జేవీఆర్ పార్కు ఎదురుగా ఉన్న వివేకానంద విగ్రహం వద్ద అధనపు నిర్మాణాలకు రూ. 30 లక్షలు, దోబి ఘాట్ ఏర్పాటుకు రూ. 70 లక్షలు, పట్టణంలోపుట్ పాత్ వ్యాపారులు చేసుకునేందుకు దుకాణాల ఏర్పాటుకు రూ. 85 లక్షలు, మెయిన్ రోడ్డు మీద ఎల్ఈడీ బల్బుల ఏర్పాటుకు రూ. 1కోటి, డంపింగ్ యార్డు



నిర్మాణానికి రూ. 70 లక్షలు, డ్రైన్స్ నిర్మాణ పనులకు రూ. 3 కోట్ల 19 లక్షలు, షాపింగ్ కాంప్లెక్స్‌ల రూ. 2 కోట్లు, మున్సిపాలిటీలోని వివిధ వార్డులలో బీటి రోడ్ల నిర్మాణాలకు రూ. 1 కోటి 50 లక్షలు, మున్సిపాలిటీలోని 23 వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణాల కోసం రూ. 8 కోట్ల 75 లక్షలు, షాదీఖానా బిల్డింగ్ నిర్మాణానికి రూ. కోట్లు, తామర పార్కు మరియు వేశ్య కాంతల చెరువు అభివృద్ధి కోసం రూ. 3 కోట్లు, గతంలో మున్సిపాలిటీలో చేసినటువంటి రూ. 3 కోట్ల 6 లక్షల నిధుల మొత్తం రూ. 30 కోట్లు ప్రభుత్వం విడుదల చేయించడంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య ప్రత్యేక చొరవ తీసుకొని విడుదల చేయించినందుకు సీఎం కేసీఆర్, ఐటీశాఖ మంత్రి కేటీఆర్‌కలకు మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, పాలకవర్గం ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది. పైన మంజూరు అయినటువంటి పనులకు త్వరలో టెండర్లు పిలిచి పనులు చేపట్టనున్నట్లు సమావేశంలో చైర్మన్ మహేష్ వివరించారు.

ఈ సమావేశంలో జీసీసీబీ డైరెక్టర్,సొసైటీ అధ్యక్షులు చల్లగుండ్ల కృష్ణయ్య, మున్సిపల్ కౌన్సిలర్‌లు దూదిపాల రాంబాబు, మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, మల్లూరు పద్మావతి, మందపాటి పద్మావతి జ్యోతి, షేక్ చాంద్‌పాషా, అద్దంకి అనీల్, రఘు, నడ్డి ప్రకాష్‌రావు, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫీ, మల్లూరు అంకం రాజు, టీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, టీఆర్ఎస్ నాయకులు మందపాటి రవీంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిష్టారం ఓసీలో సామూహిక మైసమ్మ పూజలు

## హాజరైన సింగరేణి జనరల్ మేనేజర్

*సత్తుపల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త:*

మండల పరిధిలోని కిష్టారం ఓపెన్‌కాస్టు గనిలో ప్రాజెక్టు అధికారి ఎంఏ నర్సింహారావు ఆధ్వర్యంలో ఉద్యోగులు, అధికారులు కలిసి బుధవారం మైసమ్మ తల్లికి సామూహిక పూజలు నిర్వహించారు. కిష్టారం మైన్స్‌లో వేంచేసి ఉన్న మైసమ్మ అమ్మవారి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలకు కొత్తగూడెం ఏరియా సింగరేణి జనరల్ మేనేజర్ జక్కం రమేష్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జిఎం రమేష్ మాట్లాడుతూ ఉద్యోగులు మరియు అధికారులు అమ్మవారి సన్నిధిలో క లిసి



ఇటువంటి పూజా కార్యక్రమాలను సాంప్రదాయ బద్ధంగా నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. ఉద్యోగులు , అధికారులు, కార్మికులు తత్సంబంధాలు ఏర్పాటుకు దోహదపడతాయని జీఎం రమేష్ అన్నారు. మునుముందు రోజులలో సంస్థ కంపెనీ నిర్దేశించిన ఉత్పత్తిని కిష్టారం ఓసీ ఉద్యోగులందరూ సమిష్టిగా రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని మైసమ్మ తల్లి అనుగ్రహం అందరిపై ఉండాలని జీఎం ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో వివిధ డిపార్ట్‌మెంట్‌ల యూనియన్ ప్రతినిధులు, జేవీఆర్ ఓసీ పీవో ఎస్. వెంకటాచారి, మేనేజర్ ఎం. వెంకటేశ్వర్లు, ప్రాజెక్టు ఇంజనీర్ రమణరావు, రక్షణ అధికారి గోపి, వెల్ఫేర్ అధికారి విజయ సందీప్, ఫిట్ సెక్రటరీ జి. మురళీ, జేవీఆర్ ఓసీ ఫిట్ సెక్రటరీ జె. శ్రీరాంమ్మూర్తి, రమేష్ నాయక్, సింగరేణి యూనియన్ నాయకులు ధార శీభీమయ్య, యూసఫ్, దమ్మాల పాటి శేషయ్య, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.




## ఘనంగా కాంగ్రెస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



*తల్లాడ, ప్రభాతవార్త, డిసెంబర్ 28*

జిలా కాంగ్రెస్‌పారీ ఆదేశాలు, టిపిసిసి ఎగ్జిక్యూటీవ్ మెంబర్ , మాజీ మంత్రి సంబాని చంద్రశేఖర్ ఆదేశాల మేరకు కాంగ్రెస్‌పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకుని తల్లాడ రింగ్‌రోడ్ సెంటర్‌లో తల్లాడ మండల అద్యక్షులు కాపా సుదాకర్ ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేసారు. అనంతరం జరిగే సమావేశంలో హాత్ సే హాత్ జోడో అబియాన్ కార్యక్రమాన్ని జనవరి 26న మొదలుపెట్టాలని అన్నారు. కాంగ్రెస్ మానిపెస్టోను ప్రతి గ్రామంలో తిరిగి ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలను కోరారు. ఈ సందర్బంగా తల్లాడ పట్టణ అధ్యక్షులుగా దగ్గుట నాగిరెడ్డిని నియమించారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల రఘుపతిరెడ్డి, వైరా మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ దీవెల కృష్ణయ్య, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కటికి కిరణ్‌కుమార ,కిసాన్ సెల్ అధ్యక్షులు కృష్ణారావు, ఎస్సీ సెల్ అధ్యక్షులు తాళ్ల వెంకటేశ్వర్లు, బిసి సెల్ అధ్యక్షులు గోగుల రాఘవ, కోసూరు వెంకటేశ్వర్లు, ఎస్‌టి సెల్ అధ్యక్షులు భూక్యా అంజయ్య, చిత్తలూరు రమేష్, కృష్ణార్జునరావు, ఐ రమేష్, కటిక నరసింహారావు, జమాల్ దుగ్గిదేవర కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ అసోసియేషన్ మండల అధ్యక్షులుగా గోపిశెట్టి

*తల్లాడ, ప్రబాతవార్త, డిసెంబర్ 28*



ఖమ్మం జిలా రియల్ ఎస్టేట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తల్లాడ మండల అధ్యక్షులుగా గోపిశెట్టి వెంకటేశ్వర్లును ఆ సంఘ జిలా అధ్యక్షులు అన్నం వీరప్రసాద్ నియమించారు. ఈ సందర్బంగా బానోతు నరసింహారావుతో పాటు పలువురు అతన్ని అభినందించారు.

## ఆశా, అంగన్‌వాడీ కార్యకర్తలకు శిక్షణా తరగతులు



*పెనుబల్లి, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

మండల పరిధిలోని అంగన్‌వాడీ టీచర్లు, ఆశా, ఎఎన్ఎం, హెచ్‌విఎస్‌లకు లంకపల్లి, పెనుబల్లి సెక్టార్లనందు బుధవారం ఏసిడిపిఓ మెహరున్నీసాబేగం పాల్గొని శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ మాడ్యూల్స్‌లో భాగంగా బలహీన, నవజాతి శిశువుల గురించి, అదనపు ఆహారం గురించి శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ల లక్ష్మీకాంతం, మహాలక్ష్మి, హెచ్‌వి పొట్టిమ్మ, నిర్మలకుమారి, ఎఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశాలు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీ పొంగులేటి సోదరుడు నరోత్తమరెడ్డి అకాల మృతి

*కల్లూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త*



బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పెద్దనాన్న కుమారుడు నరోత్తమరెడ్డి మంగళవారం మధ్యాహ్నం వారి స్వగ్రామమైన మండల పరిధిలోని నారాయణపురం గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతూ అకాల మరణం చెందారు. కాగా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొంగులేటి ప్రసాదరెడ్డి సోదరులు నరోత్తమరెడ్డి మృతదేహాన్ని బుధవారం సందర్శించి నివాళ్లర్పించారు. అంత్యక్రియల్లో పాల్గొన్నారు. నరోత్తమరెడ్డి మృతి తమ కుటుంబానికి తీరని లోటని పొంగులేటి సోదరులు విచారం వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరి బ్రహ్మయ్య, డాక్టర్ మట్టా దయానంద్, జారె ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత లోపించి గుంటలమయంగా రహదారి



*కల్లూరు, డిసెంబర్ 28, ప్రభాతవార్త*

కల్లూరు మండల పరిధిలోని పేరువంచలో కల్లూరు నుంచి ముత్తగూడెం వరకు రూ. 3 కోట్లతో నిర్మించిన రోడ్లన్ని గుంతలమయంగా దర్శనమిస్తున్నాయి. దీంతో రోడ్డుపై ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులెదుర్కొంటున్నారు. రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత వెక్కిరించడం వలన, నాణ్యతలో డొల్ల ఏర్పడి, నిర్మించిన రహదారులు ఇలా గుంతలమయంగా మారాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఈ రహదారిపై వాహన ప్రమాదాలు చోటుచేసుకోక ముందే రోడ్డుకు మరమ్మత్తులు చేయించాలని ప్రజలు కోరుతున్నారు.

## 26 నుండి జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు

*పాలకవీడు, డిసెంబర్ 28 ప్రభాతవార్త*

జాన్‌పహాడ్ దర్గా గ్రామపంచాయితీ పరిధిలోని జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలు జనవరి 26, 27, 28 తేదీలలో నిర్వహిస్తున్నట్లు వక్ఫ్‌బోర్డు అధికారులు తెలిపారు. సర్వమత సమ్మేళనంగా కులమతాలక తీతంగా మతసామరస్యానికి ప్రతీకగా జాన్‌పహాడ్ సైదులు దర్గా ఉర్సు ఉత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# నవజాత శిశువులు తారుమారు

**- ఆసుపత్రిలో సిబ్బంది నిర్లక్ష్యంతో బాధితుల ఆందోళన...**

**- డిఎన్ఎ పరీక్షల అనంతరం కుటుంబాలకు అప్పగింత !**

*ప్రభాతవార్త : ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో*

బాలింతకు తన బిడ్డను కాకుండా మరో శిశువును ఇవ్వడంతో గందరదోళ పరిస్థితి ఏర్పడిన ఘటన మంచిర్యాల ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో మంగళవారం రాత్రి జరిగింది. చెన్నూరు మండలానికి చెందిన ఓ గర్భిణీ ప్రసవం కోసం ఇటీవల ఆసుపత్రికి రాగా విధుల్లో ఉన్న వైద్యురాలు మంగళవారం రాత్రి శస్త్ర చికిత్స చేసింది. కొద్ది నిమిషాల తేడాతో మరో గర్భిణీకి సైతం చేయగా ఒకరికి ఆడ, మరొకరికి మగ బిడ్డ జన్మించారు. ఆడ శిశువును ఇవ్వాల్సి న చెన్నూరు మండల బాధిత బంధువులకు మగ శిశువును ఇవ్వడంతో ఆందోళన మొదలైంది. బాధిత కుటుంబసభ్యులను సముదాయించినా వినకపోవడం, వారు మగశిశువును ఇవ్వకపోవడంతో ఆసుపత్రిలో ఇబ్బందికర పరిస్థితి నెలకొంది. చివరకు బాధిత తల్లి తనకు ఆడ శిశువే జన్మించిందని చెప్పినా నిర్లక్ష్యంగా ఎలా వ్యవహరిస్తారంటూ ప్రశ్నించారు. వైద్యురాలిని వివరణ కోరగా సిబ్బందికి వివరాలు తెలిపి సరిగ్గానే శిశువును ఇచ్చి పంపించామని, వారి తొందరపాటుతో ఇలా జరిగిందంటూ చెప్పారు. తల్లికి ముందే శిశువును చూపించినట్లు తెలిపారు. ఆమె సానుకూలంగా ఉన్నా కుటుంబ సభ్యులు ఇబ్బంది పెడుతున్నారంటూ వివరించారు. కాగా ఆసుపత్రి పర్యవేక్షనాధికారి హరిశ్చంద్రారెడ్డిని వివరణ కోరగా పోలీసులకు సమాచారం ఇచ్చామని, బాధిత బాలింతలు చెబుతున్నా వినడం లేదని, పూర్తి నిర్ధారణ అయ్యే వరకు ఇద్దరిని శిశు సంక్షేమశాఖకు అప్పగిస్తామని చెప్పారు. డిఎన్ఎ పరీక్షతోనే నిర్ధారణ కానుండగా ఫలితం వచ్చేందుకు మాత్రం పక్షం రోజుల సమయం పట్టే అవకాశం ఉందన్నారు.

**- నిర్లక్ష్యంగా వ్యవహరించిన డాక్టర్లను వెంటనే తొలగించాలి....**

**- సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

ఆసుపత్రిలో శిశువులను వారి కుటుంబ సభ్యులకు ఇవ్వడంలో నిర్లక్ష్యం వహించిన డాక్టర్‌లను విధులనుంచి తొలగించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. బుధవారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి బాధితులతో మాట్లాడారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట బాధితులతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటపల్లి మండలంలోని రొయ్యలపల్లి గ్రామానికి చెందిన దళిత మహిళ ప్రసవం కోసం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చారని, ఆపరేషన్ ద్వారా పండంటి మగ బిడ్డకి జన్మనిచ్చిందన్నారు. టిటి ఇంజక్షన్ వేయించుకుని వచ్చిన తర్వాత మీకు బాబు కాదు ఆడపాప పుట్టిందని చెప్పి, ఆ మగ బాబును తిరిగి ఇవ్వండి అని బెదిరించారని పేర్కొన్నారు. తల్లి బిడ్డలను వేరుచేసే నిర్లక్ష్యపు డాక్టర్లపైన చర్యలు తీసుకోవాలని డిమండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గోమాస ప్రకాష్, దుంపల రంజిత్ కుమార్, జిల్లా కమిటి సభ్యులు ఎర్మ పున్నం, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి, బంధువులు పాల్గొన్నారు. ఏది ఏమైనప్పటికిని బాలింతలకు పిల్లలు వేరవడం వారిని శిశుసంక్షేమ శాఖకు అప్పగించడం అక్కడ కనిపించే హృదయ విదారక సన్నివేశం, డిఎన్ఏ పరీక్షలు అయ్యేవరకు వేచిచూడడం తప్ప వేరే పరిష్కారం కనిపించడం లేదు. ప్రసవవేదనను అనుభవించి నవజాత శిశువులకు జన్మనిచ్చిన తల్లులు వారిని లాలించే అవకాశం లేకపోవడంతో విషన్నవదనాలతో కనిపించారు.








# పోలీస్ శాఖ అత్యంత బాధ్యతాయుతంగా, అంకితాభావంతో పనిచేయాలి

**... జిల్లా ఎస్పి సురేష్‌కుమార్**

*కెరమెరి,ప్రభాతవార్త :*

కెరమెరి పోలీస్‌స్టేషన్‌లో జిల్లా ఎస్పి సురేష్‌కుమార్ వార్షిక తనిఖీ నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న కేసులు, దర్యాప్తు వివరాలను ఎస్ఐ వెంకటేష్‌ని అడిగి తెలుసుకున్నారు. పోలీస్‌స్టేషన్‌లో రోజువారిగా నమోద వుతున్న ఫిర్యాదులు, కేసుల రికార్డులను పరిశీలించారు. పోలీస్‌స్టేషన్ రిసెప్షన్, లాకప్,మెన్ బ్యారేక్, టెక్నికల్ రూం పరిసరాలను పరిశీలించారు. రిసెప్షన్ కౌంటర్‌ను సందర్శించి ఫిర్యాదులు స్వీకరించిన అనంతరం నమోదుచేసిన రిసెప్షన్ డైరీని పరిశీలించారు. సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి మాట్లాడుతూ పోలీసుశాఖ అత్యంత బాద్యతాయుత వ్యవస్థ అని, విధుల పట్ల అంకితాభావంగా ఉండాలని, ప్రజలకు ఎళ్లప్పుడు అందుబాటులో ఉండాలని పేర్కొన్నారు. న్యాయబద్ధంగా చట్టాన్ని అమలు చేయడం పోలీసు బాధ్యత అని, ముందుగా చట్టాలను స్వయంగా పాటిస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలవాలన్నారు. ఎటువంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడకుండా పటిష్టంగా పెట్రోలింగ్ నిర్వహించాలని పేర్కొన్నారు. రహదారి వెంట డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించడానికి కృషిచేయాలని తెలిపారు. ఎటువంటి సమాచారమైనా డయల్ 100 ద్వారా తెలుపవచ్చని సూచించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సమావేశంలో ఆసిఫాబాద్ డిఎస్పి శ్రీనివాస్, వాంకిడి సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకటేష్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# నాణ్యమైన విద్యను అందించడం కోసం ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు

*కాగజ్‌నగర్,ప్రభాతవార్త :*

జిల్లాలోని గిరిజన ప్రాంత విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం కోసం ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలను ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. బుధవారం జిల్లాలోని కాగజ్‌నగర్‌లో ఏర్పాటు చేసిన ఏకలవ్య రెసిడెన్షియల్ ఆదర్శ పాఠశాలను భద్రాలచం నుండి వర్చువల్ ఆన్‌లైన్ విధానం ద్వారా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రారంభించారని తెలిపారు. గిరిజన, మారుమూల ప్రాంతాల్లో ఉన్న షెడ్యూల్డ్ తెగల విద్యార్థిని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే ల్యోంతో ఏకలవ్య రెసిడెన్షియల్ పాఠశాలలను దేశంలో ప్రారంభించడం జరిగిందని అన్నారు. దేశంలో విద్యను అత్యంత ప్రధాన్యత ఇచ్చి, అన్ని ప్రాంతాల్లో విద్యాలయాలు నిర్మిస్తూ వసతులు, సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని, ఈ పాఠశాలలో సీబిఎస్ఈ సిలబస్ విధానంలో విద్యను అందించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులకు మంచి భవిష్యత్తు అందించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అందరికి విద్యను అందించడం ద్వారా దేశాభివృద్ధి జరుగుతుందని, ఈ క్రమంలో జిల్లాలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం ఏకలవ్య రెసిడెన్షియల్ ఆదర్శ పాఠశాలను మంజూరు చేసిందని తెలిపారు. పాఠశాల పనులు పూర్తయితే జిల్లాలోని 480 మంది విద్యార్థులకు విద్య అందుతుందని, మొదటి దశలో 20 కోట్ల రూపాయల వ్యయంతో పాఠశాల సముదాయ భవనం, విద్యార్థినులకు గార్మెంటరి బ్లాక్, వంటశాల, భోజనశాల, ఇతరత్రా మౌళిక వసతులు కల్పించడం జరుగుతుందని, రెండవ దశలో 15 కోట్ల రూపాయలతో మౌళిక సదుపాయాలతో పూర్తిస్థాయి పనులు చేపట్టం జరుగుతుందని ఎతలిపారు. ఇప్పటికి 50 శాతం పనులు పూర్తి అయ్యాయని, 6వ తరగతి నుండి ఇంటర్ వరకు విద్యను అందించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ కోవలక్ష్మి, సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప, సంబంధిత శాఖల అధికారులు , పాల్గొన్నారు.



కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త



# టేకు చెట్ల నరివేత

**... 6 గురి రిమాండ్... పరారీలో ఇద్దరు**

*పెంబి,ప్రభాతవార్త :*

పెండి మండలంలోని అంకెన గ్రామ అటవీ ప్రాంతంలో టేకు చెట్లను నరికిన 8 మందిపై అటవీ అధికారులు కేసు నమోదు చేసి జిల్లా జ్యూడిషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ ముందు ఆరుగురు నిందితులను హాజరు పరచగా నిందితులకు 14 రోజులు రిమాండ్ విధించినట్లు ఎఫ్ఆర్ఓ రామకృష్ణ రావు తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. ఈనెల 12 తేదీని బుర్మలెరి గ్రామానికి చెందిన మండడి అమృత్ రావు, మందడి మనోహర్, పెంద్రం విఠల్, సిడం గంగారం, సిడాం దేవరావు, కోట్నాక్ మాక్కులు, ముద్దం నారాయణ, మేగవత్‌దేవ్‌రావు అను 8 మంది నిందితులు 2,54,000 విలువ గల 21 టేకు చెట్లను అంకెన అటవీ ప్రాంతంలో నరికినట్లు అటవీ అధికారులు తెలిపారు. వీరిలో ముద్దం నారాయణ, మేగవత్, దేవరావు అను ఇద్దరు వ్యక్తులు పరారిలో ఉన్నట్లు పేర్కొన్నారు. అటవీ ప్రాంతంలోకి అక్రమంగా ప్రవేశించి అటవీ జంతువులను వేటాడిన, చెట్లను నరికిన సదరు, వ్యక్తులపై కఠిన మైన చట్టాలుపెట్టిన చర్యలు తీసుకుంటామని ఎఫ్ఆర్ఓరామకృష్ణ రావు ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు డి. శ్రీనివాస్, డి. ప్రభాకర్, శ్రీనివాస్, ఎఫ్‌బిఓలు రాధాకృష్ణ, పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావం దినోత్సవ వేడుకలు

*వాంకిడి,ప్రభాతవార్త :*

వాంకిడి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మండల అధ్యక్షుడు గుర్నులే నారాయణ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ కబల హస్తాల నుండి విముక్తి కోసం కాంగ్రెస్ పార్టీ ఎన్నో ఎనలేని సేవలు అందించిన్నారు. నాటి నుండి నేటి వరకు ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఇవ్వడానికి మూల కారణం కాంగ్రెస్ పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గుర్నులే మెంగాజి, వాంకిడి జిపి ప్రెసిడెంట్ అనిల్, సీనియర్ నాయకులు గుండ య్య, వడ్లూరి ఎల్లయ్య, బెల్లంకొండ రాజేశ్వర్, ప్రకాష్, జబారే గణేష్, రమేష్, ధర్మ, చందు, కొండయ్య, సిద్ధు, రాము, వైసిపి పార్టీ నాయకులు సుధాకర్, పాల్గొన్నారు.



# ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం

*జైనూర్,ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్స వాన్ని జైనూర్ మండల కేందర్రంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. పార్టీ ఆవిర్భావ దినోత్స వాన్ని పురస్కరించుకుని ప్రధాన చౌరస్తాలో కాంగ్రెస్ పార్టి నాయకులు కేక్‌కట్ చేశారు. స్వీట్లు పంచారు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టి మండల అధ్యక్షుడు ఎండి ముభిక్ అహ్మద్, నాయకులు తౌఫిక్, అయ్యుబ్‌ఖాన్, ఇస్లాం, తదితరులు ఉన్నారు.

## సింగరేణి సంస్థ క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తుంది

**- శ్రీరాంపూర్ జియం బి.సంజీవ రెడ్డి**

**- విజేతలకు బహుమతుల ప్రధానం**

నస్పూర్, ప్రభాతవార్త:

సింగరేణి సంస్థ క్రీడాకారులను ఎల్లవేళలా ప్రోత్సహిస్తూ, వారికి కావాల్సిన సదుపాయాలు కల్పించడంలో అన్ని ప్రభుత్వరంగ సంస్థల కంటే ముందు వరుసలో ఉంటుందని శ్రీరాంపూర్ జనరలల్ మేనేజర్ బి. సంజీవ రెడ్డి అన్నారు. బుధవారం శ్రీరాంపూర్ ప్రగతి మైదానంలోని సిఈఆర్ క్లబ్‌లో నిర్వహించిన కంపెనీ స్థాయి బాడీ బిల్డింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ పోటీల విజేతలకు జియం సంజీవ రెడ్డి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా జియం మాట్లాడుతూ పోటీల విజేతలు కోల్ ఇండియా స్థాయిలో జరిగే పోటీల్లో సింగరేణికి గుర్తింపు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో తెబొగకసం కేతిరెడ్డి సురేందర్ రెడ్డి, ఎస్వోటు జియం ఎం. త్యాగరాజు, అధికారుల సంఘం శ్రీరాంపూర్ ఏరియా నాయకులు దేవేందర్ రెడ్డి, డిజియం (పర్సనల్) పి.గోవింద రాజు, క్రీడల కార్యదర్శి పాలకుర్తి రాజు, సీనియర్ పిఓ కాంతారావు, సంక్షేమాధికారి శాంతన్, స్పోర్ట్స్ సూపర్‌వైజర్లు సుందర రాజు, జాన్ వెస్లీ, చాట్ల అశోక్, పి.శ్రీనివాస్, హెచ్. రమేష్, క్రీడల న్యాయనిర్ణేతలు ఏసప్ప, మల్లేష్ యాదవ్, ఇంతియాజ్, తెలంగాణ స్టేట్ బాడీ బిల్డింగ్ వెయిట్ లిఫ్టింగ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్, స్పోర్ట్స్ కోఆర్డినేటర్ తోట సురేష్, జనరల్ కెప్టెన్ ఆర్.గోపాల్, అన్ని ఏరియాల వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.




## సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం

**- మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు**

నస్పూర్, ప్రభాతవార్త:

బడుగు, బలహీనవర్గాల సంక్షేమం, అభివృద్ధి దిశగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతుందని మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు అన్నారు. బుధవారం నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 24, 25 వార్డులలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ సందర్భంగా కేసీఆర్ నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. స్థానిక సమస్యలను అడిగి తెలుసుకుని, పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, కౌన్సిలర్లు కేడిక ప్రకాష్ రెడ్డి, మద్రి రాజమౌళి, బండి పద్మ, కుర్మిళ్ల అన్నపూర్ణ, నాయకులు సురేందర్ రెడ్డి, ఖాసీం, గరిసె రామస్వామి, పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన అడిషనల్ కలెక్టర్

నస్పూర్, ప్రభాతవార్త:

నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని తోళ్ల వాగు నుండి శ్రీరాంపూర్ వరకు జరుగుతున్న పారిశుద్ధ్య పనులను బుధవారం మంచిర్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ రహదారులపై పేరుకుపోయిన చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని, ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తి స్థాయిలో నివారించడానికి అవసరమైన చర్యలు చేపట్టాలని, తోళ్ల వాగు నుండి శ్రీరాంపూర్ వరకు జాతీయ రహదారికి ఇరువైపులా మొక్కలు నాటి, సంరక్షించాలని, నస్పూర్ పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, మున్సిపల్ కమీషనర్ తన్నీరు రమేష్, ఏఈఈ మధు, వార్డు ఆఫీసర్లు ప్రభాకర్, లక్ష్మయ్య, రమేష్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## విజయ హైస్కూల్‌లో ఋషి పరంపర దినోత్సవం

నిర్మల్ రూరల్, ప్రభాతవార్త :

సనాతన భారత ఆచార సాంప్రదాయాలను పురస్కరించుకుని ఆచార్య వారసత్వం-ఋషి పరంపర దినోత్సవాన్ని నిర్మల్‌లోని స్థానిక విజయ ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. పాఠశాల జనరల్ సెక్రటరీ అయ్యన్నగారి భూమయ్య మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని ఋషులు, మునులు మనకు ఎప్పుడో పరిచయం చేశారని అన్నారు. ప్రముఖ ఋషులైన ధన్వంతరి, ఆర్యభట్ట, సుశ్రుత, వాల్మీకి, చరక మొదలైన ఋషుల సిద్ధాంతాలను పాఠశాల ప్రిన్సిపాల్ సామ మోహన్‌రెడ్డి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు 25 మంది ఋషుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ మంచిర్యాల నాగభూషణం, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సీరం విజయలక్ష్మి, ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ప్రజా సంఘాల నాయకులను వెంటనే విడుదల చేయాలి

**- మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాంబ్లే అతిష్‌కుమార్**

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:

భద్రాచలం జిల్లా పర్యటనకు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము వస్తున్న నేపథ్యంలో ఆదివాసీ, ప్రజా సంఘాల నాయకులను ముందస్తు అరెస్ట్ చేయడం ఆ ప్రజాస్వామికం, రాజ్యాంగ వ్యతిరేకమని మానవ హక్కుల వేదిక జిల్లా అధ్యక్షులు కాంబ్లే అతిష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఏర్పాటు చేసిన ఆయన మాట్లాడారు. రాష్ట్రపతికి తమ సమస్యల అర్జీలను అందజేయాలనుకున్న ఆదివాసీ ప్రజా సంఘాల నాయకులను ముందస్తుగా అరెస్ట్ చేసి పోలీసు స్టేషన్‌కు తరలించడం దారుణమన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు కాంబ్లే రాజేందర్, కాంబ్లే శిలానంద్, పరత్వాగ్ రాజేశ్వర్, వాఘ్మారే నితేష్ పాల్గొన్నారు.



# మంచిర్యాల వార్త

## ఘనంగా కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

నస్పూర్, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ 138వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం నస్పూర్ పట్టణంలో కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా సిసిసి కార్నర్‌లోని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాల వేసి, కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సురిమిల్ల వేణు, జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్, జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖలీద్, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అజయ్ గౌడ్ నాయకులు మల్లేష్, తిరుపతి, రాజన్న, చిలుక మల్లేష్, సదానందం, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

నస్పూర్, ప్రభాతవార్త:

ఎన్నో ఏండ్లుగా సింగరేణి స్థలాల్లో నివాసం ఉంటున్న నస్పూర్ పట్టణంలోని 1వ వార్డులోని 36 మంది లబ్దిదారులకు బుధవారం మంచిర్యాల ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఈసంపల్లి ప్రభాకర్, వైస్ చైర్మన్ తోట శ్రీనివాస్, పట్టణ అధ్యక్షుడు సుబ్బయ్య, కౌన్సిలర్లు వంగ తిరుపతి, బండి పద్మ, అన్నపూర్ణ, కుమార్, మహేష్, తెబొగకాసం నాయకులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## టీడీపీలో పలువురు చేరిక

ఆదిలాబాద్, ప్రభాతవార్త:

ఆదిలాబాద్ నియోజక వర్గంలోని మావల మండలంలో బుధవారం తెలుగు యువత పార్లమెంట్ అధ్యక్షులు గాలిపెల్లి నాగన్న ఆధ్వర్యంలో పలువురు యువకులు టీడీపీలో చేరారు. రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి అల్లూరి రాజారెడ్డి, యువకులకు పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో బొంపెల్లి రవి, రొడ్డ గంగన్న, సుంక నారాయణ, తార రవి, పోశెట్టి, ఆడెల్లు, కృష్ణ, రాజేశ్వర్, రాజేష్, పట్టణ పార్టీ అధ్యక్షులు ఎండి రఫీక్, జిల్లా నాయకులు తోకల లస్మన్న, ఆకుల రాము చేరారు.



## బొగ్గు వెలికి తీతను, విద్యుత్ తయారీ ప్రక్రియను తెలుసుకోవడానికి కోల్ టూరిజం సింగరేణి దర్శన్ యాత్ర దోహదం

**- సింగరేణి డైరెక్టర్ ఎస్.చంద్రశేఖర్**

**- కోల్ టూరిజం సింగరేణి దర్శన్ ప్రారంభోత్సవం**



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ప్రజలందరూ బొగ్గు గనుల్లో బొగ్గు వెలికి తీతను, విద్యుత్ తయారీ ప్రక్రియను తెలుసుకోవడానికి కోల్ టూరిజం సింగరేణి దర్శన్ యాత్ర ఎంతగానో దోహద పడుతుందని డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశేఖర్ అన్నారు. టిఎస్ఆర్టీసీ, సింగరేణి యాజమాన్యం సంయుక్తంగా ఏర్పాటు చేసిన జిడికె 7ఎల్ఇపి భూగర్భ గనిని సందర్శకులు ప్రత్యేక్షంగా వీక్షించడానికి కోల్ టూరిజం సింగరేణి దర్శన్‌ను బుధవారం డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా ఎస్.చంద్రశేఖర్ ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. సింగరేణి ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి అతిథులుగా జిఎం సేఫ్టీ కార్పొరేట్ గురువయ్య, ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ, ఎఎల్‌పి జిఎం ఎన్‌వికె శ్రీనివాస్, టిబిజికెఎస్ అధ్యక్షులు బి.వెంకట్రావ్, ప్రధాన కార్యదర్శి మిర్యాల రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ కెంగర్ల మల్లయ్య, జిఎం రెస్క్యూ వెంకటేశ్వర్లు, జిఎం సేఫ్టీ ఆర్జీ రీజియన్ సాంబయ్య, జిఎం ఎక్స్‌ప్లోజివ్స్ ఎల్వి సూర్య నారాయణ, అధికారుల సంఘం ప్రతినిధిగా డి.చంద్రమౌళి, రీజనల్ మెనేజర్ ఆర్టీసీ కరీంనగర్ కుస్రో సాహ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ సింగరేణి సిఅండ్ఎండి ఎన్.శ్రీదర్ ఆదేశాల మేరకు పర్యటనకు వచ్చిన సందర్శకులకు జిడికె 7ఎల్ఇపి గనిలోనూ, సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం, మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో ప్రయాణికుల కోసం అన్ని ఏర్పాట్లు చేశామని అన్నారు. సింగరేణి సంస్థకు సంబంధించిన విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి, గనులలో బొగ్గు నిక్షేపాలను తవ్వి తీసే విధానాన్ని విఫులంగా వివరిస్తూ గని, యంత్రాల నమూనాలను గని వెలుపల ప్రదర్శించడం జరుగుతుందని, అనంతరం వారిని చైర్ కార్ ద్వారా భూగర్భ గనిలోకి దింపి పని స్థలాలను ప్రత్యేక్షంగా వీక్షించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్, ఎస్ఓటూజిఎం అబ్దుల్ సలీం, ప్రాజెక్ట్ అధికారి మోహన్ రెడ్డి, వికెపి పిఓ శ్రీనివాస్ రెడ్డి, రక్షణాధికారి బి.రవీందర్, ఏరియా ఇంజనీర్ రాధాక్రిష్ణ రావు, డిజిఎం పర్సనల్, అధికార ప్రతినిధి జి.రాజేంద్ర ప్రసాద్, డిజిఎం వర్క్‌షాప్ ఎర్రన్న, డిజిఎం ఐఇ మురళీ క్రిష్ణ, రెస్క్యూ సూపరింటెండెంట్ మాధవ రావు, గని మెనేజర్ నీలేష్ మహేంద్ర, ఇతర అధికారులు, ఉద్యోగులు, పర్యాటకులున్నారు.

## అవినీతి ఆరోపణలపై అడిషనల్ ఎస్పీ విచారణ

**చందుర్తి, ప్రభాతవార్త :** చందుర్తి సర్కిల్ ఇన్స్‌పెక్టర్‌గా పనిచేసి అవినీతి ఆరోపణలతో కరీంనగర్ డీఐజీ కార్యాలయానికి అటాచ్డ్‌పై వెళ్లిన సిఐపై బుధవారం అదనపు ఎస్పీ చంద్రయ్య చందుర్తి సర్కిల్ కార్యాలయంలో విచారణ చేపట్టారు. ఇక్కడ సీఐగా పనిచేసినప్పుడు అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు రావడంతో ఉన్నతాధికారులు సీఐపై వేటు వేశారు. బాధితులు డీజీపీ కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టినట్లు తెలిసింది.

## మన ఊరు - మన బడి పనులను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**మల్యాల, ప్రభాత వార్త:** మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా మల్యాల మండలం రామన్న పేట జడ్‌పి హైస్కూల్, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన పనులను బుధవారం జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ మంద ముకరందు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనం, నర్సరీ, గ్రామీణ క్రీడా ప్రాంగణాలను ఆయన పరిశీలించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి మండలంలో చేపడుతున్న అభివృద్ధి పనులను ఈజీఎస్, పల్లె ప్రగతి, పనుల పురోగతితో పాటు ఇతర కార్యక్రమాల అమలు తీరును రికార్డులను పరిశీలించారు. ఆయనతో పాటు మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి సురేష్ కుమార్, జిల్లా విద్యాధికారి జగన్ మోహన్ రెడ్డి, మల్యాల పంచాయతీరాజ్ డిప్యూటి మనోహర రావు, ఎంపిడివో శైలజా, ఎంపివో వాసవి, ఎంఈవో శ్రీనివాస్, ఈజీఎస్ ఏపివో శ్రీనివాస్, ఏఈలు జ్ఞానేశ్వర్, ఇబ్రహీం లు పాల్గొన్నారు.

## శానిటరీ ఇన్స్పెక్టర్ పోస్టుకు ఔట్ సోర్సింగ్ ఉద్యోగే దిక్కా..?

మొదటి పేజీ తరువాయి...

**జమ్మికుంట, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీకి సానిటరీ ఇన్స్పెక్టర్ గా పర్మినెంట్ ఉద్యోగి లేక అవుట్ సోర్సింగ్ ఉద్యోగికి బాధ్యతలు అప్పగించడం వల్ల ఎవరికి లాభం...? జమ్మికుంట మున్సిపాలిటీ ఆదాయానికి పెట్టింది పేరు. అటువంటి మున్సిపాలిటీ కి మంచి పాలకవర్గం అహర్నిశలు కష్టపడే చైర్మన్ ఉన్నప్పటికి అధికారులు మాత్రం ఆశాజనకంగా లేరు. ఇంత పెద్ద మున్సిపాలిటీకి గత కొన్ని సంవత్సరాలుగా ఒక్క పర్మినెంట్ ఉద్యోగి కూడా సానిటరీ ఇన్స్పెక్టర్‌గా బాధ్యతలు పరిపూర్ణంగా నిర్వర్తించిన రోజులు లేవు, ఏ అధికారి కూడా ఇక్కడ సానిటరీ ఇన్స్పెక్టర్‌గా పని చేయడానికి సానుకూలత చూపించకపోవడం వెనక కారణం ఏమిటి.... అసలు ఏం జరుగుతుంది మున్సిపాలిటీలో ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి సానిటరీ ఇన్స్పెక్టర్ బాధ్యతలు అప్పగించవచ్చా... అప్పగించిన ఎన్ని రోజులు ఆ ఉద్యోగి ఆ పదవికి అర్హుడా,,, అనర్హుడా అతడు చెప్పిందే వేదం అతను చేసిందే శాసనం లెక్క జమ్మికుంట మున్సిపాలిటీలో కనబడుతుంది. జమ్మికుంట మున్సిపాలిటి మొత్తానికి తానే బాసుగా వ్యవహరిస్తూ పెత్తనం చేయడం స్థానికంగా చర్చనీయాశంగా మారింది. ఒక ఔట్ సోర్సింగ్ ఉద్యోగికి ఇంత పెద్ద బాధ్యతలు అప్పగించడం వెనక మతలబు ఏమిటి అనేది అంతు చిక్కని ప్రశ్న. జమ్మికుంట సానిటరీ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న వ్యక్తిపై అడపదడప బాధితులు అటు మున్సిపల్ కమీషనర్‌కు ఇటు రెవెన్యూ శాఖకు అతను చేసిన కబ్జాలపై ఫిర్యాదులు చేసిన ఎవరు పట్టించుకున్న పాపాన పోలేదని బాధితులు మీడియాతో వాపోతున్నారు. మాకు న్యాయం చేయాలంటూ బుధవారం వారు మీడియాను ఆశ్రయించారు. పట్టణానికి చెందిన ఒక బాధితుడు తన నివేషణ స్థలాన్ని అన్యాయంగా ఆక్రమించుకుని తాను ఇల్లు కట్టుకున్నాడని ఇదేమిటి అని ప్రశ్నిస్తే తనను బెదిరిస్తున్నాడని బాధితుడు మీడియా ముందు వాపోయాడు. ఈ విషయంపై స్థానిక తహాశీల్దార్ కు, మున్సిపల్ కమీషనర్‌కు ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని చివరకు కోర్టును ఆశ్రయించాల్సిన పరిస్థితి వచ్చిందని కోర్టు తీర్పును కూడా ధిక్కరిస్తూ ఆ స్థలంలో ఇల్లు కట్టడం అతని దౌర్జన్యానికి నిదర్శమని బాధితుడు కన్నీరు పెట్టుకుంటూ మీడియా ముందు వాపోయాడు. ఇంత జరిగినా అతనిపై మున్సిపల్ అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు అని బాధితుడు ఆవేదన చెందుతున్నారు. అక్రమంగా ఆక్రమించుకుని కడుతున్న ఇంటికి కోర్టు నుండి ఇంజక్షన్ ఆర్డర్ వచ్చినా కూడా అవి ఏవి పట్టించుకోకుండా ఆ ఇంటికి నెంబర్ కేటాయించిన జమ్మికుంట మున్సిపల్ కమీషనర్ అంటే అక్రమార్కుడికి అండగా అధికారులు ఉన్నారు అన్న దానికి ఇది నిదర్శమని అని చెప్పుకోవచ్చు. అంతేకాకుండా ప్రభుత్వ స్థలంలో అక్రమంగా షెడ్లు వేసి తన బినామీల పేరు మీద ఇంటినెంబర్ తీసుకున్న దాఖలాలు కూడా ఉన్నాయని పలువురు బాధితులు చెబుతున్నారు. అది ఇంత వరకు నిజమో విచారణ చేపడితే మరిన్ని నిజాలు బయటకు వస్తాయని పట్టణ ప్రజలు అంటున్నారు. నిఘా వర్గాలు ఔట్ సోర్సింగ్ ఉద్యోగి అక్రమ ఆస్తులపై బాధితుల నుండి ముఖ్యమైన సమాచారం సేకరించినట్లు తెలిసింది. సేకరించిన వివరాలకు ఉన్నత అధికారులకు నివేదిక పంపించినట్లు సమాచారం. ఇలా చెప్పుకుంటూ పోతే విధీ వ్యాపారుల నుండి కార్పొరేట్ వ్యాపారుల వరకు అతను చెప్పిందే విధంగా భయపడుతూ బతుకుతున్నారు. అంటే అతని వెనుక ఎవరు ఉన్నారు అనేది దాలర్ల ప్రశ్న ఇలా చెప్పుకుంటూ పోతే సానీటరీ ఇన్స్పెక్టర్ చేస్తున్న అక్రమ దందాలు రోజుకొకటి వెలుగుచూస్తున్నాయి.



## వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును కలిసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావును కలిసి వినతి పత్రాన్ని అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్. జగిత్యాల పట్టణంలో క్రిటికల్ హెల్త్ కేర్ యూనిట్ కోసం 50 పడకలను మంజూరు చేసిన సందర్భంగా ధన్యవాధాలు తెలియజేసి దాని భూమి పూజ కార్యక్రమానికి హాజరు కావాలని కోరడం జరిగింది.జగిత్యాల పట్టణంలో రక్త నిధి సరిగా లేనందున నూతన రక్తనిధి మంజూరు చేయాలని,లింగంపేట్‌లో బస్తీ దవాఖాన మంజూరు చేయాలని కోరడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంగా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో కంటి ఆపరేషన్ కోసం సరియైన పరికరాలు,వసతుల కొరత ఉందని వాటిని మంజూరు చేయాలని కోరడం జరిగింది.

## మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదు

**- జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి**

**- ముత్తారం నర్సరీని పరిశీలించిన జిల్లా పంచాయతీ అధికారి**



**ముత్తారం, ప్రభాతవార్త:** మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం తగదని జిల్లా పంచాయతీ అధికారి వి.చంద్రమౌళి హెచ్చరించారు. ముత్తారం మండల కేంద్రంలోని నర్సరీని బుధవారం ఆయన సందర్శించారు. నర్సరీలో పెంచుతున్న మొక్కలను, నిర్వహకుల పని తీరును పరిశీలించారు. నిర్దేశిత సమయానికి మొక్కలను సిద్ధం చేయాలని ఈ సందర్భంగా ఆయన నర్సరీ నిర్వహకులకు సూచించారు. ఆయన వెంట డివిజనల్ పంచాయతీ అధికారి టి.రాంబాబు, ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్, ఎంపివో బైరి వేణు మాదవ్, సర్పంచ్ తూటి రజిత, పంచాయతీ కార్యదర్శి సంతోష్ తదితరులున్నారు.

## మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులతో వైజాగ్ పర్యటన



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** ర పర్యటన నిమిత్తం తెలంగాణ రాష్ట్ర ఎస్సీ అభివృద్ధి మైనారిటి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ దంపతులు బుధవారం సాయంత్రం వైజాగ్ బయలుదేరి వెళ్లారు. గురువారం రాత్రికి తిరిగి మంత్రి హైదరాబాద్ చేరుకోనున్నారు.

## టిఎల్ఎం మేళాను ప్రారంభించిన అదనపు కలెక్టర్ మకరంద్

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త:** జగిత్యాల పట్టణంలోని టీచర్స్ భవన్ (డిసిఈబి)లో నిర్వహించిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ (టిఎల్ఎం) మేళాను జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మంద మకరంద్ బుధవారం ప్రారంభించారు.వివిధ పాఠశాలల నుండి ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎంను పరిశీలించారు.విద్యార్థుల్లో విషయం పట్ల అవగాహన పెంచడానికి బోధనోపకరణాలు ఎంతో ఉపయోగపడుతాయని చెప్పారు.జిల్లా విద్యాధికారి బి.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ తరగతి గదిలో బోదనోపకరణాలను ఉపయోగిస్తూ అభ్యసన ఫలితాలు రాబట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి బి.గాయత్రి, ఎఫ్ఎల్ఎన్ నోడల్ అధికారి సిహెచ్.మురళిమోహన్‌చారి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు జి.రాజమౌళి, సీహెచ్, రామ్మోహన్, జీ.నర్సయ్య, సెక్టోరియల్ అధికారి కొక్కుల రాజేష్, డిఆర్పీలు శ్రీనివాస్, రమేష్, సత్యనారాయణ, మురళి, జగిత్యాల రూరల్ మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

